

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1


**సిరీస్ కివీస్‌దే. ఆఖరి వన్డేలో టీమిండియా ఓటమి**



సంపుటి : 14 | సంచిక : 22 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 19-01-2026 | పేజీలు :12 | వెల :03/-

## పెట్టుబడులపై సీఎం స్పెషల్ ఫోకస్.. దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో కీలక భేటీలు

**అమరావతి, జనవరి18**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికారుల బృందం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఆదివారం దావోస్ బయలుదేరారు. గన్నవరం నుంచి ఢిల్లీకి సీఎం బృందం వెళ్లారు. సీఎం చంద్రబాబు వెంట దావోస్ బృందంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. ఢిల్లీలో ఈరోజు రాత్రి 1.45 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం భారత కాలమానం ప్రకారం 11 గంటలకు జ్యూరిచ్‌కు చేరుకోనున్నారు. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు జ్యూరిచ్‌లోని స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ కానున్నారు. అనంతరం సీఎంతో ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక చైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్ సమావేశం కానున్నారు.

## జాషువా అడుగుజాడల్లో మధురకవి మల్లవరపు

**జనవరి 18 పల్లె వెలుగు :**




కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని. కవి హృదయానికి అనివార్యంగా అమ్మతనం ఉండాలి. అమ్మ బలవర్ధకమూ జీర్ణయోగ్యమైన ఆహారాన్ని మాత్రమే బిడ్డకు అందించినట్లుగా కవి కూడా సమాజానికి అవసరమైన తాత్త్వికస్ఫూర్తిని పాఠకవిధేయంగా కవిత్వంలో ప్రబోధించాలి. వేమన నుండి గద్దర్ వరకూ అనేకమంది మహాకవులు ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించి సాహిత్యానికి సమున్నత విలువనూ విస్తృతినీ సమకూర్చారు. ఇదే ఎరుకతో జాషువా లాంటి కవులు పద్యకవిత్వాన్ని మరోమలుపు తిప్పారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో జాషువా మార్గంలో మడమ తిప్పకుండా పయనించిన సాహితీమూర్తుల్లో విశిష్టకవి మల్లవరపు జాన్. జాన్ పేరు ఈ తరం వచన కవులకు పరిచయం లేకపోవచ్చు. దివాకర్ల వెంకటావధాని, విశ్వనాథ సత్యనారాయణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, కరుణశ్రీ, సినారె, బోయి భీమన్న, కొలకలూరి ఇనాక్, నాగభైరవ కోటేశ్వరరావు, బేతవోలు రామబ్రహ్మం వంటి సుప్రసిద్ధ కవి పండితులకు మాత్రం నులివెచ్చని రాగిముద్ద లాంటి ఆయన పద్యకవిత్వం పరమ ఇష్టం. "తేనెలూరు తెల్గు తీరు గనుంగొౝన కోర్కె వొడమువారు" మల్లవరపు జాన్ కావ్యాలను పరిశీలించమని తుమ్మల సీతారామమూర్తి రసహృదయులకు పిలుపునిచ్చాడు.

## బకాయిలు చెల్లించి.. ఉద్యోగులకు నిజమైన సంక్రాంతినిచ్చాం: సీఎం చంద్రబాబు

**అమరావతి, జనవరి 18:పల్లె వెలుగు**




తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా.. 80 శాతం ఫిర్యాదులు భూములపైనే ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. కొంత మంది క్రెడిట్ చోరీ అంటూ మాట్లాడుతున్నారని తెలిపారు. రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేసుకున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పట్లో 'మదరాసి' అని అవహేళన చేస్తే తెలుగుజాతి ఒకటుందని ప్రపంచానికి గుర్తుచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు నివాళులర్పించారు.అనంతరం ఎన్టీఆర్ రాకముందు చదువు లేని వ్యక్తులే రాజకీయాల్లో ఉండేవారని గుర్తు చేశారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని పేర్కొన్నారు. త్వరలో మరో 700 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉగాదికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. సమర్థవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చినమాట ప్రకారం.. ఈ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.

## విద్యుత్ కొనుగోలులో నిజమేది?

**అమరావతి బ్యూరో :**

- ◆గత ప్రభుత్వ టారీఫే కొనసాగింపు
- ◆ధరలు తగ్గించామని ప్రచారం
- ◆ప్రతి నెల 40పైసల బాదుడు కొనసాగింపు



## ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ కళాపరిషత్ ఉత్సవాలు

### ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

**ఒంగోలు కల్చరల్, జనవరి 18**



ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఒంగోలు పీవీఆర్ మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలలో భాగంగా ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి హరిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు మాట్లాడుతూ సినీరంగంలోనూ, రాజకీయరంగంలోనూ తనదైన ముద్రతో, నిబద్ధతతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని చెప్పారు. అంతేకాకుండా తెలుగుజాతి కీర్తిపతాకను జాతీయస్థాయిలో ఎగురవేశారని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు, వెల్‌విషర్ శంకర్, బెజవాడ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోలాట ప్రదర్శన అలరించింది.

## ట్రంప్ సుంకాలపై ఘాటుగా స్పందించిన ఇయు

**బ్రస్సెల్స్ పల్లె వెలుగు**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై యూరోపియన్ యూనియన్ దేశాలు శనివారం ఘాటుగా స్పందించాయి. 'ప్రమాదకరమైన దిగజారుడు మురికి' సూచిస్తున్నాయని హెచ్చరించాయి. "సుంకాలు అట్లాంటిక్ సంబంధాలను దెబ్బతీస్తాయి. ప్రమాదకరమైన దిగజారుడు పరిస్థితి'ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. యూరప్ ఐక్యంగా, సమన్వయంతో మరియు సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ఉంటుంది" అని యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్, ఇయు కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలు ఎక్స్‌లో పేర్కొన్నారు. "సుంకాలు యూరప్ మరియు అమెరికాలను పేదలుగా మార్చే ప్రమాదం ఉంది. మన ఉమ్మడి శ్రేయస్సును దెబ్బతీస్తుంది. గ్రీన్‌ల్యాండ్ భద్రత ప్రమాదంలో ఉంటే, దాన్ని నాటో లోపల పరిష్కరించగలము" అని ఆమె పేర్కొన్నారు. సుంకాల ముప్పును చర్చించడానికి యూరోపియన్ యూనియన్‌లోని 27 దేశాల రాయబారులు ఆదివారం అత్యవసరంగా సమావేశం కానున్నారు.

## జాతరో..జాతర



**(సిరిసిల్ల)పల్లె వెలుగు**

సిరిసిల్ల మానేరు తీరంలో శివనామం మార్మోగింది. ఉప్పొంగిన భక్తి పారవశ్యం.. కిక్కిరిసిన జనం మానేరు తీరంలో శివపార్వతుల కల్యాణాలు. గంగమ్మ జాతరకు తరలివచ్చిన భక్తుల్లు మానేరు తీరంలో శివనామం మార్మోగింది. హ్లాదకరమైన వాతావరణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మాండవ్య నదీ తీరంలో మూడు చోట్ల శివకల్యాణం జాతరలతో కోలాహలం నెలకొంది. ఆదివారం సిరిసిల్ల మానేరు వాగులో గంగాభవాని జాతర అత్యంత కన్నుల పండువగా సాగింది. గంగాభవానికి పరమేశ్వరునికి కల్యాణం జరిపించారు. సిరిసిల్లతోపాటు తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, వేములవాడ, గంభీరావుపేట, బోయినపల్లి, చందుర్తి, కోనరావుపేట మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు.

## చర్మం మెరిసేందుకు



అలా చేస్తే చర్మం తేమను కోల్పోతుంది. గోరువెచ్చటి నీటిని మాత్రమే స్నానానికి వినియోగించాలి.దాహంఅనిపించకపోయినా తరచూ మంచినీళ్లు తాగుతూ ఉండాలి.రాత్రి పూట బాదం, వాల్‌నట్స్‌ను నీళ్లలో నానబెట్టి ఉదయాన్నే తినాలి.

## ఆ ఏడుగురు

**జనవరి 18 పల్లె వెలుగు :**

పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఏడు పోలీసు స్టేషన్లలో కొత్త ముఖాలు కనిపించనున్నాయి.



ఐదు డివిజన్ల పరిధిలోని ఏడుగురు ఇనస్పెక్టర్లకు స్థానచలనం కలగనుంది. త్వరలో అధికారికంగా జాబితా విడుదల చేస్తారు. పశ్చిమ, ఉత్తర, సెంట్రల్ డివిజన్లతో పాటు రూరల్ డీసీపీ పరిధిలోని మైలవరం, నందిగామ డివిజన్లలో ఈ మార్పులు జరగనున్నాయని తెలిసింది.పోలీస్ కమిషనరేట్‌లో కదలికలు. పక్క జిల్లాకు 'పశ్చిమ'లోని ఇనస్పెక్టర్ ప్రయత్నాలు.త్వరలో అధికారిక జాబితా విడుదల.పోలీస్ కమిషనరేట్‌లోని పశ్చిమ డివిజనలో జాతీయ రహదారి ఎక్కువ విస్తీర్ణం ఉంటుంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 19-01-2026

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.(ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 18 :**
వన్యప్రాణుల సంరక్షణపై అటవీ శాఖ చర్యలు చేపడుతూ ఉంది . ఫీల్డ్ డైరెక్టర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ ఎస్ ఎస్ టి ఆర్, బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ ఆదేశాల మేరకు నారాయణపురం నారపురెడ్డి కుంట సెక్షన్ పరిధిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్ సిబ్బందితో కలిసి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళా జాతర బృందాల ద్వారా అటవీ వణ్యప్రాణుల చట్టాల మరియు అడవికి నిప్పులు పెట్టడంపై ప్రజలకు మ్యాజిక్ ఫిక్స్ ద్వారా అవగాహన కల్పించే పనులను చేపట్టారు. అడవుల్లోకి ప్రవేశించడం, చెట్లు నరకడం,వన్యప్రాణులను వేటాడడం,అడవిలో పశువులను మేపడం వంటి పనులు చేస్తే అటవీ చట్టాల ద్వారా కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు. అటవీ సంరక్షణలో భాగంగా అటవీ సంపద అయిన కలప,మరియు జంతువులను వేటాడిన నేరంగా పరిగణిస్తామని అన్నారు. వేటాడిన మాంసాన్ని అమ్మినా కొన్న నేరం కిందికే వస్తుందని అన్నారు. అటవీ సంపద అక్రమంగా తరలిపోకుండా నాకాబంది నిర్వహిస్తూ చెక్ పోస్ట్ లలో మరియు అనుమానస్పద ప్రదేశాల్లో వాహనాలు తనిఖీ చేయడం కూడా జరుగుతుందన్నారు. అటవీ సంపదను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలకు కూడా ఉంది కాబట్టి, సంపద పరిరక్షణలో అటవీ శాఖకు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ప్రసన్న ప్రొటెక్షన్ వాచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి కి ప్రత్యేక మౌని అమావాస్య పూజలు

**దొర్నిపాడు జనవరి 18 పల్లె వెలుగు న్యూస్**



దొర్నిపాడు మండలం గోవిందిన్నే గ్రామంలో వెలిసిన మూల పెద్దమ్మ తల్లికి మౌని అమావాస్య సందర్భంగా ఆదివారంఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్నఅమ్మవారికి ఉదయం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించి చీరాచారతో ఒడి బియ్యము పోసి గ్రామ ప్రజలు అమ్మవారిని కొలిచే భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు, ఆలయ పూజారులు మాట్లాడుతూ ఆదివారం వచ్చిన మౌని అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు తో పాటు రాత్రి చెక్కభజన కార్యక్రమాల అనంతరము అల్పాహార ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైవిజయవంతం చేయాలని వారు కోరారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**పాణ్యం జనవరి 18 పల్లె వెలుగు :**
మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు గణపం జయరామిరెడ్డి మాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ ఇప్పా సుధాకర్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు,మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి,రంగా రమేష్, అమరసింహారెడ్డి, మిలటరీ సుబ్బారెడ్డి, దుర్వేసి కిట్టు,లాయర్ బాబు,శివ శంకర్ రెడ్డి,గంగా నారాయణ, ఖాదర్ బాషా,దేవదానం ఇతర గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరిమద్దెలలో ఆంజనేయ స్వామికి విశేష పూజలు

**-అమావాస్య సందర్భంగా ఘనంగా ?**
**అభిషేకాలు భక్తుల సందడి**





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమద్దుల గ్రామంలో అమావాస్య సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుండి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుడు గోవిందు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. హనుమంతుని జయంతిని చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు వైభవంగా జరుపుకుంటారు. శ్రీరామనవమి తరువాత వచ్చే గొప్ప ఉత్సవం హనుమాన్ జయంతి . హనుమాన్ జయంతిని జరుపుకోవడం , ఆరోజున అన్నదానం చేయడం అనంతకోటి పుణ్య ఫలాన్ని అనుగ్రహిస్తుంది. ఒకవేళ ఏదైనా కారణం చేత, హనుమాన్ జయంతి జరుపుకోలేనివారు బాధపడాల్సిన అవసరం లేదు . ప్రతి మాసంలో వచ్చే అమావాస్యరోజున హనుమంతుని ఇలా ఆరాధించండి . అనంతమైన పుణ్యంతోపాటు, అష్టైశ్వర్యాలూ సిద్ధిస్తాయని సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాలలో ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు.**
**పాదయాత్ర, రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమాలు.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మరియు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు నంద్యాలలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పార్టీ శ్రేణులతో కలిసి నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాలాంటి సామాన్య మైనార్టీ బిడ్డకు రాజకీయాల్లో గుర్తింపునిచ్చి, మంత్రిని చేసి, ఈ స్థాయిలో నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన పెట్టిన రాజకీయ భిక్ష వల్లే నేడు నేను మీ ముందు ఈ హోదాలో ఉన్నానన్నారు. రూ.2 కే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాల వంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన అపర దానకర్ణుడు ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లని నమ్మి పాలన సాగించిన యుగపురుషుడు అని. ఎన్టీఆర్ కన్న కలలను నిజం చేసే దిశగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , లోకేష్ గారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలే ఈ ప్రభుత్వానికి దిక్సూచి" అని కొనియాడారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. యువత మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులకు మరియు పేద ప్రజలకు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి ఫరూక్ స్వయంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించి, పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, జిల్లెల్ల శ్రీరాములు, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, డాక్టర్ రవికృష్ణ, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, డాక్టర్ బాబాన్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు వార్డు, గ్రామ ఇంచార్జి లు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానములో వాహనదారులకు అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ సిఐ చాంద్ భాష.**





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మ సత్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాహనదారులకు ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ చాంద్ భాషా మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు సెల్ఫోన్ డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ చేయరాదని, నో పార్కింగ్ ప్లేస్ లలో వాహనాలు ఉంచరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మైనర్ లు టూ విల్లర్ బైక్ డ్రైవింగ్ చేయరాదని అలా చేసిన ఎడల 5,000 జరిమానా విధిస్తామని అన్నారు. ప్రతి ఒక్క వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు సూచనలతో పాటు తగు జాగ్రత్తలు తీసుకొని తమ గమ్యాన్ని సురక్షితముగా చేరాలని ట్రాఫిక్ సిఐ చాంద్ భాషా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు.

# ఈ నెల 19న ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**అర్జీలు ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు.**

**సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్ : 1100.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఈ నెల 19వ తేదీ (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, డివిజన్ కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఆన్‌లైన్ ద్వారా ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్ ద్వారా లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించడం ద్వారా తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్జీదారులు ముందుగా తమ సమస్యలను సంబంధిత మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లోని అధికారులకు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలతో మాత్రమే జిల్లా కేంద్రంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# బ్యాటరీల దొంగల ముఠా అరెస్టు: 11 బ్యాటరీలు స్వాధీనం

**-విలువ సుమారు రూ. 1.50 లక్షలు**

**-సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుల గుర్తింపు**

**-కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ వెల్లడి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని పలు ప్రాంతాల్లో వాహనాల బ్యాటరీలను దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 1.50 లక్షల విలువైన 11 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వరుస దొంగతనాలతో కలకలం: గత నెల రోజులుగా ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్, ఉద్యోగ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ బిల్డింగ్స్ తదితర ప్రాంతాల్లో పార్కింగ్ చేసి ఉన్న ఆటోలు, ట్రాక్టర్లు, జేసీబీలు, బోర్ వెల్ వాహనాల బ్యాటరీలు వరుసగా చోరీకి గురయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మూడు వేర్వేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిఘా పెట్టి పట్టుకున్న పోలీసులు: ఎస్ఐలు గోపినాథ్, శరత్ కుమార్, క్రైమ్ పార్టీ సిబ్బంది మురళి, సుబ్బరాయుడు, జీనస్ లతో కూడిన బృందం ఘటనా స్థలాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. దీని ఆధారంగా చెంచు నగర్ కు చెందిన సుధాకర్ (19), మహేంద్ర (19) ఈ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. ఆదివారం గుత్తి పెట్రోల్ బంకు సమీపంలో వీరి కదలికలపై నిఘా ఉంచి అదుపులోకి తీసుకున్నారు. షెడ్డులో బ్యాటరీల నిల్వ: పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. దొంగిలించిన 11 బ్యాటరీలను విక్రయించేందుకు వీలుగా తమ ఇంటి వెనుక ఉన్న షెడ్డులో దాచినట్లు తెలిపారు. నిందితుల సమాచారంతో పోలీసులు ఆ బ్యాటరీలను సీజ్ చేశారు. రికవరీ చేసిన సొత్తును బాధితులకు అప్పగిస్తామని, నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నామని సీఐ పేర్కొన్నారు. వరుస దొంగతనాల కేసును ఛేదించిన పోలీస్ బృందాన్ని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు అభినందించారు.

# సిపిఎం ఉద్యమ నిర్మాణంలో తెలకపల్లి. నరసింహయ్య కృషి మరువలేనిది

**-నరసింహయ్య ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి...టి. రమేష్ కుమార్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం పార్టీ నిర్మాణంలో టి.నరసింహయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన పాత్ర మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం నరసింహయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో నంద్యాల సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షతన టి.నరసింహయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, నరసింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ.. సిపిఎం ఉద్యమ నిర్మాణంలో టి.నరసింహయ్య ది ప్రత్యేక స్థానమన్నారు. 1964 తరువాత పార్టీ లోని అత్యధిక వర్గం నక్సలిజంతో విడిపోయాక ఒక్కడే జిల్లా అంతటా తిరిగి ఉద్యమాన్ని నిర్మించారన్నారు. కార్యకర్తల్లో సైదాంతిక అవగాహన కల్పించడంలోనూ,జాతీయ అంతజాతీయ పరిస్థితులను అంచనా వేయడంలోనూ, జిల్లా లో నీటిపారుదల రంగంలోనూ, రైతంగా వ్యవసాయ, విద్యార్థి, యువజన సంఘాలను నిర్మించడములోనూ నరసింహయ్య గారి పాత్ర ఆమోగమన్నారు. ఆయన సైదాంతిక బాట ఉద్యమకారులకు స్ఫూర్తి దాయకమన్నారు. అప్పట్లో యువత లో సోషలిజం పట్ల ఉతేజన్ని నింపడంలోనూ, సమస్యలను అంచనా వేయడంలోనూ, పేద, నిరుపేద అట్టడుగు వర్గాల ప్రజలకోసం నరసింహయ్య ఆనాడు పని చేశారన్నారు.జిల్లా వ్యాప్తంగా సిపిఎం ను నిర్మించడంలోనూ, విస్తరించడంలోనూ నరసింహయ్య తీవ్ర కృషి చేశారని రమేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన చూపిన బాటలో ప్రయాణిస్తు ప్రజాసమస్యలపై పోరాటాలు చేయడం తోనే ఆయనకు నిజమైన నివాళు అర్పించిన వాళ్ళమౌతామని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ నరసింహయ్య ఉద్యమ నాయకులకు స్ఫూర్తిదయాకమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయినప్పుడే నిజమైన నివాళ్లు అర్పించిన వాళ్లమౌతమని మద్దులు అన్నారు. అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్టితులను అంచనా వేయడంలోనూ ఆయనకు ఎవ్వరు చాటి లేరన్నారు.ప్రజా ఉద్యమాలను నడపడంలోనూ, పాలకుల ఎత్తుగడలను అంచనా వేసి పార్టీని విస్తరింప జేసినా మహానాయకుడు నరసింహయ్య ని అయన సేవలను గుర్తు చేశారు.సిపిఎం నేత నరసింహయ్య కు నివాళ్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, వి. ఏసురత్నం, ఎం నాగేశ్వరావు, ,టి. రామచంద్రుడు,సీనియర్ నాయకులు రామరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా.నరసింహ, వెంకట లింగం, మౌలాలి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఆర్.నాయక్, పట్టణ కమిటీ సభ్యులు సుబ్బారావు, ప్రజానాట్యమండలి నాయకులు సుధాకర్, చిన్న బాలహుస్సేన్ తదితరులు ఉన్నారు.

# మతతత్వానికి వ్యతిరేకంగా పోరాటం తీవ్రతరం




పల్లె వెలుగు

దేశవ్యాప్తంగా మైనార్టీలు, దళితులు ఇతర అణగారిన ప్రజలపై దాడులు పెరిగిపోతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ ఆందోళన వ్యక్తం చేశారు. హిందూత్వ మతతత్వ దాడులకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి, ఎన్నికల కమిషన్ జట్టుకట్టి కుట్రపూరితంగానే ఎస్ఐఆర్ అమల్జేస్తున్నట్లు విమర్శించారు.ఆదివారం కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చకుండా నిరోధించడానికి తమ పార్టీ అప్రమత్తంగా ఉంటుందని అన్నారు.

# గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

## యేలంపల్లె శివశంకర్ రెడ్డి





పాణ్యం జనవరి 18 పల్లె వెలుగు :

చేయాలనే తపన ఉంటే అభివృద్ధి ఆగదని బలపనూరు గ్రామ టీడీపీ నాయకుడు యేలంపల్లె శివశంకర్ రెడ్డి నిరూపిస్తున్నారు.పాణ్యం మండలం బలపనూరు గ్రామపంచాయతీలో ఉన్న ఒడుగండ్ల గ్రామంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతూ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అంటూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు.ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రజల మధ్యే తిరుగుతూ సమస్యలను గుర్తించిన శివ శంకర్ రెడ్డి ఉత్సాహంతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి పెట్టారు.చిన్నపాటి వర్షాలకు భారీ వర్షాలకు ఏండ్ల నాటి సమస్యగా మారిన రసూల్లా పేట ఒడుగండ్ల గ్రామాల మధ్యన ఉన్న కావేటి వాగు బ్రిడ్జిపై నీరు ప్రవహిస్తూ ఉండటం వలన గ్రామాల రాకపోకలకు విద్యార్థులు పొలాలకు వెళ్లే కూలీలు రైతులు ఆ రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు వీరి ఇబ్బందులను గుర్తించిన టిడిపి నాయకుడు శివ శంకర్ రెడ్డి 40 వేల రూపాయలు సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి వాగుకు అడ్డుగా మారిన జమ్ము ముళ్ళపదలు చెత్తాచెదారం తొలగించి బాగు చేయించారు. దీంతో స్థానికులకు రాకపోకల ఇబ్బందులు తొలగిపోతాయని అక్కడి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గ్రామంలోని గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమవుతూ భరోసా కల్పించడం శివ శంకర్ రెడ్డి కి ప్రత్యేకతగా నిలుస్తోంది.ఈ క్రమంలోనే గ్రామ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.గ్రామాభివృద్ధి ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న టిడిపి నాయకుడు యేలంపల్లె శివశంకర్ రెడ్డి కి గ్రామ యువత,ప్రజలు నీవెంటే మేము అంటూ హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం అమావాస్య రోజున విశేష పూజలు.

**బ్రహ్మముహూర్తంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన కార్యక్రమం. ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





పల్లె వెలుగు పాణ్యం.

పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గంధం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నాగరాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 19-01-2026

# పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనుషులలో చెరగని ముద్ర

పల్లె వెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన శ్రీవల్లి కొత్తూరు సుబ్రహ్మణ్యం దేవస్థానం ఈవో రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ .



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
శ్రీవల్లి కొత్తూరు సుబ్రమణ్యం స్వామి సన్నిధిలో పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను శ్రీవల్లి కొత్తూరు సుబ్రహ్మణ్యం స్వామి ఈవో రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ పల్లె వెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అనతి కాలంలోనే పాఠకుల హృదయాలను దోచుకుంటూ, పాఠకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఏకైక డిజిటల్ మీడియా పత్రిక పల్లె వెలుగు దినపత్రిక అని శ్రీవల్లి కొత్తూరు సుబ్రహ్మణ్యం స్వామి ఈవో రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ తెలిపారు. పల్లె వెలుగు దినపత్రిక పాఠకుల మనసును దోచుకుంటూ అతి వేగముగా దూసుకుపోతుందని కొనియాడారు. పత్రికలు కొత్త పుంతలు తొక్కుతున్న సమయంలో పాఠకుల అభిరుచులకు అనుగుణముగా ఎప్పటికప్పుడు తాజా వార్తలను అందిస్తు, మారుతున్న రాజకీయ పరిమాణాలపై విశ్లేషణలు అందిస్తున్న పల్లె వెలుగు దినపత్రిక అభినందినీయమన్నారు. పత్రిక యాజమాన్యానికి, కార్యాలయ సిబ్బందిని, నంద్యాల జిల్లా విలేకరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నంద్యాల రూరల్ రిపోర్టర్ పై రెడ్డి లలిత కుమారి, పల్లె వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

# గజ్జహళ్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**హోళగుంద పల్లె వెలుగు జనవరి18**
మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ తనయుడు ఆరుబోట్ల గిరిమల్ల, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీరసూల్ మాట్లాడుతూ తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్‌పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారానే అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి రాజకీయ చరిత్రలో రికార్డు సృష్టించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిరెడ్డి, బొజ్జన్న, హరూన్ భాష, దాసరి రామ, రహిమాన్ ,వడ్డే వీరేష్ , చందు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి కి నివాళి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 18 :**
మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం బండి ఆత్మకూరు మండలంలో పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. వెంగల్ రెడ్డి పేట గ్రామంలో తోట శివయ్య శ్రీనివాసులు పల్లె వెంకటరామిరెడ్డి లక్ష్మిరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ళ కుంట చెంచుగూడెంలో క్లస్టర్ లింగారెడ్డి తో పాటు పివి సుబ్బయ్య, లింగేశ్వర రావు చంద్రపాల్ షేక్ హుస్సేన్ సామేలు వేణుగోపాల్ అలీ తదితరులు గిరిజన పుత్రులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు గిరిజన పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. తారక రామారావు చేసిన సేవలను వారు కొనియాడారు. చిన్నదేలాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ రామారావు పాలనలో పేదల సంక్షేమం కోసం కృషి చేశారని కొనియాడారు. రెండు రూపాయల కిలో బియ్యం తోపాటు పేదలకు కూ దుగుడ్డు సౌకర్యం కల్పించారని అన్నారు. వెలుగోడు వద్ద తెలుగు గంగ రిజర్వాయర్ నిర్మించి నంద్యాల జిల్లా ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడంతోపాటు, ఎన్నో ఏళ్లుగా బీడుగా ఉన్న భూములకు సాగునీరు సౌకర్యం ఏర్పాటు చేయడంలో ఎన్టీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. పెద్దదేవలాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నీరాజనం అర్పించారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులను కార్యకర్తలను బండి ఆత్మకూరు రప్పించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అనుకున్నారు. అయితే ఈ కార్యక్రమం కేవలం విగ్రహానికి దండలు వేయడంతో నే సరిపుచ్చారు. ఎంతో ఆర్భాటంగా ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహిస్తారని ఊహించిన కార్యకర్తలకు నిరాశే ఎదురైంది. మొక్కుబడిగా దండ వేసి మమ అనే రీతిలో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఒక నాయకుడు కూడా ఎన్టీఆర్ సేవల గురించి మాట్లాడలేదు. ఆయనను కీర్తించే పనికి పూనుకోలేదు.





# పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**
నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఎన్టీఆర్ నందమూరి తారక రామా రావు గారి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, పేదల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, పేదల ఆకలి తెలిసిన నాయకుడు( ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి) నందమూరి తారక రామారావు అని మండల టిడిపి అధ్యక్షులు పంట దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టీడీపీ సీనియర్ నాయకుడు సీతారామి రెడ్డి ఇంటిదగ్గర గడివేముల మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం. అవి ఎన్టీఆర్ లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్ని రోజులు ఆయన ప్రజల గుండెల్లో బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ దగ్గర చేర్చారు. బడుగు



బలహీన వర్గాలకు చేయూతను అందించారు. నేను తెలుగు వాడినని ప్రతి ఒక్కరు గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు కాబట్టి రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారు. ఇప్పుడు అవి దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. గాలేరు – నగరి, తెలుగు గంగ లాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి, గడివేముల సొసైటీ చైర్మన్ దేశం సత్యనారాయణరెడ్డి, గడివేముల మూల పెద్దమ్మ



కమిటీ చైర్మన్ దేశం రమణా రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల టిడిపి జిల్లా అధ్యక్షులు దుబ్బా రమణారెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, టీడీపీ సీనియర్ నాయకులు సీతారామి రెడ్డి, పాణ్యం బిసి సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ యాదవ్, కరిమద్దల ఈశ్వర్ రెడ్డి, బి.రమణా రెడ్డి, కొరటమద్ది కృష్ణమాచారి, తిరుపాడు రాజు, భోగేశ్వరం ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, బూజునూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు పంట వెంకటరామిరెడ్డి, ఆళ్లగడ్డ ఈశ్వర్ రెడ్డి, కొర్రపోలూరు జయన్న, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్ భాషా, బిలకలగూడూరు నజీర్ అహ్మద్ మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య బలోపేతానికి మరింత కృషి

**రాష్ట్ర అధ్యక్షుడు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్**

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 18 పల్లె వెలుగు**
రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్యను మరింత బలోపేతం చేసే దిశగా కడప, ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు ఇసుకపల్లె కామేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం గ్రామంలోని బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం ఆవరణలో ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని జిల్లాలలో కార్యవర్గాన్ని విస్తరించి పటిష్టం చేస్తామని ఆయన తెలిపారు. మన సంఘాన్ని పటిష్టం చేసుకోవడం ద్వారా మన ఉనికిని చాటుకొని ప్రభుత్వపరంగా కూడా మనకు రావలసిన ప్రయోజనాలను పొందే దిశగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామేశ్వర వరప్రసాద్ అన్నారు.బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ.. బ్రాహ్మణులందరూ సమైక్యంగా ఏకతాటిపై నిలిచి మన సమైక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. గరుడ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రూ.10 వేల నుండి రూ. 20 వేలకు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కామేశ్వర వరప్రసాద్ , రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాన్ని విన్నవిస్తామని ఆయన తెలిపారు. సమాఖ్య నాయకులు గాలి శ్రీనివాసరావు, వేదాంతం వెంకట హరనాథ్ లు మాట్లాడుతూ హిందువులపై, సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య కార్యదర్శి నగర దోన సుధీర్ మాట్లాడుతూ అరాచక శక్తుల నుండి హిందూ ధర్మాన్ని కాపాడుకునేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కు మద్దతు పలకాలని వారు సూచించారు.పురోహితులు తమ పిల్లలలో ఒకరిని వేద విద్యను చదివించాలని, అలాగే ఆడపిల్లలను పురోహితులకు ఇచ్చి వివాహం చేయడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గం ఎంపిక..ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కన్వీనర్ గా మాధవల్లి విశ్వనాథ శాస్త్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కరణం నవీన్, పురోహిత ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్య శర్మ, అర్చక ఉపాధ్యక్షులుగా కరణం కృష్ణ మోహన్ రావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నగరదోణ మల్లిక, అక్షింతల శ్రీనివాసశర్మ, ఆదినారాయణ, శశికళ విజయ్ కుమార్,ప్రశాంతి,రాజశే రాజశేఖర్,బాలమురళీకృష్ణ,కైప లక్ష్మి నారాయణ,సత్యనారాయణ,కల్యాణి,సీతారామశర్మ, తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యన్. వెంకట రామరాజు, కొత్తపల్లి అజయ్ కుమార కార్య నిర్వాహక అధ్యక్షులు గాలి శ్రీనివాస రావు, వేదం హరి,ఉమామహేశ్వర రావు ప్రసాద్,ప్రసాద్,వాసుదేవరావు,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి





**గూడూరు పల్లెవెలుగు జనవరి 18**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ప్రజానాయకులు నందమూరి తారకరామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని టీడీపీ నాయకులు కొనియాడారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమం,సామాజిక న్యాయం, మహిళా సాధికారత లక్ష్యంగా అనేక సంస్కరణలను అమలు చేసి తెలుగు రాష్ట్ర రాజకీయాలకు కొత్త దిశానిర్దేశం చేశారని తెలిపారు.రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజాసేవను ప్రతిష్ఠించిన మహానాయకుడిగా ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారనిపేర్కొన్నారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా, కోడుమూరు నియోజకవర్గం గూడూరు నగర పంచాయతీ పాత బస్టాండ్ ప్రాంగణంలో టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ చూపిన ప్రజాసేవ స్ఫూర్తిని కొనసాగిస్తున్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోజుగు సృజన్, సింగిల్ విండో డైరెక్టర్ రేమాట వెంకటేష్,కౌన్సిలర్లు మల్లాపు బుడ్డంగలి, కోడుమూరు షాషావలి,కుమ్మరి ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పెద్ద చాంద్, నరసింహులు,వాల్మీకి సంఘం అధ్యక్షులు బాబు,విద్యా కమిటీ చైర్మన్ కర్ణ, మరియు టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు చీకటిలో వెళ్లాలంటేనే వెనకడుగు వేసే పరిస్థితి





**గూడూరు పల్లెవెలుగు జనవరి 18**
పేరుకే గూడూరు నగర పంచాయతీ కానీ ఓ చిన్న గ్రామం కన్నా అధ్వానంగా మారింది,పాత బస్టాండ్ సర్కిల్.మరి కొత్త బస్టాండ్ నుండి పులకుర్తి రోడ్డు వరకు 23 విద్యుత్ స్తంభాలు ఉన్నాయి,వాటిలో మూడు స్తంభాల లైట్లుమాత్రమే వెలుగుతున్నాయ్,మిగతా 20 విద్యుత్ స్తంభాలు ఉన్నాయి.వాటిలో ఏ ఒక్కటికీ లైట్లు కూడాలేవు.సంవత్సరాలు తరబడి ఇదే పరిస్థితి నెలకొంది.ప్రజలు ఆ చీకటిలో వెళ్లాలంటేనే వెనకడుగువేసేపరిస్థితి ఉంది ముందుకు వెళ్లాలంటే దొంగల భయం లేదా చీకటిలో ఏదో జరగవచ్చు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు, గూడూరు నగర పంచాయతీ అధికారులు కూడా ఈ సమస్యగురించి ఏమాత్రం పట్టించుకోకుండా,ఉదయం ఆఫీసుకు వచ్చామా సాయంత్రం ఇంటికి వెళ్ళామా అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు అని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు నగర పంచాయతీ ఏఈ మరి అధికారులుతో గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గూడూరు నగర పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వర్గధామం స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం

**నంద్యాల నవ నిర్మాణ సమితి, ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో**
**మొత్తం 6 వేల మొక్కలతో నందన వనంలా మారుతున్న స్వర్గధామం: నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు.**





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాలలో స్థానిక పివి నగర్ సమీపంలో ఉన్న స్వర్గ ధామం స్మశానవాటికలో ఆదివారం నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ సహకారంతో పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ ఈరోజు 500 పూల మొక్కలు నాటుతున్నామని దీనితో మొత్తం 6 వేల పూల మొక్కలతో స్వర్గధామం స్మశాన వాటికను నందనవనంలా మారుస్తున్నామని అన్నారు. నంద్యాల చుట్టుపక్కల 15 కిలోమీటర్ల వరకు స్వర్గధామం సేవలు అందిస్తున్నామని, వైకుంఠ రథాలు, ఫ్రీజర్ బాక్సులు, స్మశాన వాటికలో అంత్యక్రియల కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని అన్నారు. పి.వి.నగర్ వాసులకు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత రెండుసార్లు స్వచ్ఛభారత్ అవార్డులు స్వర్గధామం స్మశాన వాటిక కు రావడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సమితి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, గెలివి రామకృష్ణ, శేషబాబు, కశెట్టి కృష్ణమూర్తి, రావినూతల దుర్గాప్రసాద్, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ దిలీప్, దేవరశెట్టి శ్రీనివాసులు,వసుంధరా దేవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి కీర్తిని దశదిశలా చాటిన ఎన్టీఆర్



**హొళగుంద పల్లె వెలుగు జనవరి18**
ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీరసూల్



దేశ విదేశాల్లో తెలుగువారి కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆ ర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆలూరు లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్ల నబీరసూల్ రక్తదానం చేశారు. అనంతరం ముల్ల నబీరసూల్ మాట్లాడుతూ. రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహల్లి టీడీపీ నాయకులు చాంద్ , మాకన్నా తదితరులు రక్తదానం చేశారు.?

## రంగమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ



**గూడూరు పల్లెవెలుగు జనవరి 18**
గూడూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు శేషతల్లి రంగమ్మ 70 శనివారం రాత్రి హార్ట్ ఎటాక్ తో మరణించడంతో కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ సాంబశివుడు కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు బండి రాజు మాజీ ఎంపిటిసి సుభాకర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అలహం కుమార్ బాబు తదితరులు కలిసి రంగమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు

**చాగలమర్రి . పల్లె వెలుగు;**
స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కొనియాడారు నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం ఎన్టీఆర్ అభిమానులుఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా చాగలమర్రి పట్టణములో సల్లా నాగరాజు నివాసంలోని పార్టీ ఆఫీస్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి



పూలమాలలు వేసి నివాళులర్పించిన అభిమానులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్నె తగ్గని కీర్తి, జనం మరవని ఖ్యాతి స్వర్గీయ నందమూరి తారకరామారావుది అన్నారు.తెలుగు జాతి ఆత్మ గౌరవాని ప్రపంచపు నలు దిశలా చాటి చెప్పిన ఘనత.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ బిసి సంఘం స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , టౌన్ ఉపాధ్యక్షులు కామిశెట్టి రమేష్ , టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , ఆవుల ప్రతాప్ , టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , ఇటుకల చంద్రమోహన్ , యల్లంపల్లె శంకర సుబ్బా ,పార్టీ కార్యకర్తలు , పార్టీ అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 19-01-2026

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం అమావాస్య రోజున విశేష పూజలు

**ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**పాణ్యం జనవరి 18 పల్లె వెలుగు :**
బ్రహ్మముహూర్తంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన కార్యక్రమం. పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## అమావాస్య ప్రత్యేక పూజలు

**భక్తులతో కిటికీటలాడిన దేవరగట్టు.**
**ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ పోతులింగేశ్వర స్వామి.**

**హోళగుంద పల్లె వెలుగు జనవరి18**
ఆదివారం అమావాస్య సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటికీటలాడింది.స్వామి అమ్మవార్లకు అభిషేకం, రుద్రాభిషేకం, బిల్వర్చన, బండారు అర్చన, కుంకుమార్చన నిర్వహించినట్లు అర్చకులు మల్లయ్య స్వామి, మహేష్ స్వామి తెలిపారు. అనంతరం స్వామి అమ్మవార్లను పూలమాలతో, తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళహారతి ఇచ్చారు. స్వామివారి దర్శనం కోసం మహిళలు, చిన్నారులు మెట్టు మెట్టుకు కుంకుమ బండార అంటిస్తూ, కర్పూరాలు వెలిగిస్తూ భక్తిశ్రద్ధలతో గిరి పైకి ఎక్కి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కర్ణాటక భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన ఏర్పాటు చేశారు. అదేవిధంగా గజ్జహల్లి గ్రామంలోని వెలసిన శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు పూజారి శీను తెలిపారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు గ్రామస్తులు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం

**రుద్రవరం. పల్లె వెలుగు:**



మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు టిడిపి మండల కన్వీనర్ లింగం వెంకట రంగ నాయకులు శెట్టి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం రోడ్డు నుంచి గ్రామం లోని తెలుగంగ 21 ఉప కాలువ వరకు దాదాపు రూ 10 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. రోడ్డు గత కొన్ని నెలల నుంచి పూర్తిగా దెబ్బ తినడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆమె వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం కోసం దాదాపు 10 లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మోడల్ స్కూల్ వెళ్లే విద్యార్థులకు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జిగ చంద్ర, సుబ్బారావు, రామచంద్రుడు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సిపిఎం ఉద్యమ నిర్మాణంలో తెలకపల్లి. నరసింహయ్య కృషి మరువలేనిది

**-నరసింహయ్య ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి.టి. రమేష్ కుమార్**



**నంద్యాల బ్యూరో. జనవరి 18 (పల్లె వెలుగు ):**
ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఎం పార్టీ నిర్మాణంలో టి.నరసింహయ్య ఎనలేని కృషి చేశారని, ఆయన పాత్ర మరువలేనిదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ అన్నారు.ఆదివారం నరసింహయ్య వర్ధంతి సందర్భంగా సిపిఎం కార్యాలయంలో నంద్యాల సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షతన టి.నరసింహయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్, నరసింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ సిపిఎం ఉద్యమ నిర్మాణంలో టి.నరసింహయ్య ది ప్రత్యేక స్థానమన్నారు.1964 తరువాత పార్టీ లోని అత్యధిక వర్గం నక్సలిజంతో విడిపోయాక ఒక్కడే జిల్లా అంతటా తిరిగి ఉద్యమాన్ని నిర్మించారన్నారు.లిలికార్యకర్తల్లో సైదాంతిక అవగాహన కల్పించడంలోనూ,జాతీయ అంతజాతీయ పరిస్థితులను అంచనా వేయడంలోనూ, జిల్లా లో నీటిపారుదల రంగంలోనూ, రైతంగా వ్యవసాయ, విద్యార్థి, యువజన సంఘాలను నిర్మించడములోనూ నరసింహయ్య గారి పాత్ర ఆమోగమన్నారు. ఆయన సైదాంతిక బాట ఉద్యమకారులకు స్పూర్తి దాయకమన్నారు. అప్పట్లో యువత లో సోషలిజం పట్ల ఉతేజన్ని నింపడంలోనూ, సమస్యలను అంచనా వేయడంలోనూ, పేద, నిరుపేద అట్టడుగు వర్గాల ప్రజలకోసం నరసింహయ్య ఆనాడు పని చేశారన్నారు.జిల్లా వ్యాప్తంగా సిపిఎం ను నిర్మించడంలోనూ, విస్తరించడంలోనూ నరసింహయ్య తీవ్ర కృషి చేశారని రమేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన చూపిన బాటలో ప్రయాణిస్తు ప్రజాసమస్యలపై పోరాటాలు చేయడం తోనే ఆయనకు నిజమైన నివాళు అర్పించిన వాళ్ళమౌతామని అన్నారు.సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు మాట్లాడుతూ నరసింహయ్య ఉద్యమ నాయకులకు స్పూర్తిదయాకమన్నారు ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయినప్పుడే నిజమైన నివాళ్లు అర్పించిన వాళ్లమౌతమని మద్దులు అన్నారు.అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్టితులను అంచనా వేయడంలోనూ ఆయనకు ఎవ్వరు చాటి లేరన్నారు.ప్రజా ఉద్యమాలను నడపడంలోనూ, పాలకుల ఎత్తుగడలను అంచనా వేసి పార్టీని విస్తరింప జేసినా మహానాయకుడు నరసింహయ్య ని అయన సేవలను గుర్తు చేశారు.సిపిఎం నేత నరసింహయ్య కు నివాళ్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, వి. ఏసురత్నం, ఎం నాగేశ్వరావు, ,టి. రామచంద్రుడు,సీనియర్ నాయకులు రామరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా.నరసింహ, వెంకట లింగం, మౌలాలి, జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఆర్.నాయక్, పట్టణ కమిటీ సభ్యులు సుబ్బారావు, ప్రజానాట్యమండలి నాయకులు సుధాకర్, చిన్న బాలహుస్సేన్ తదితరులు ఉన్నారు.

# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం అమావాస్య రోజున విశేష పూజలు..!

**-బ్రహ్మముహూర్తంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన కార్యక్రమం**
**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**పాణ్యం. ఎస్.కొత్తూరు. పల్లె వెలుగు. జనవరి 18.**
పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నాగరాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# హోరా హోరీగా ముగిసిన హెచ్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్

**క్రీడలతో మానసిక ఆరోగ్యం.టిడిపి సీనియర్ నాయకులు ఈ.గోవింద్ గౌడ్**
**విజేతలకు బహుమతులు అందించిన యువ నాయకులు రాజేంద్ర గౌడ్,భువనేష్ గౌడ్,లక్ష్మీ నారాయణ గౌడ్**





**హోళగుంద పల్లె వెలుగు జనవరి18**
క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈ. గోవిందు గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ హోళగుంద ప్రీమియర్ లీగ్ -3.శీ ఆదివారం విజయవంతంగా ముగిసింది.ఆదివారం ఫైనల్ మ్యాచ్ హంటర్ 11 శ ఫ్రీడం టైగర్స్ జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. ఈ రసవత్తరమైన మ్యాచ్లో హంటర్ 11 విజేతగా నిలిచింది.ఈ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి టీడీపీ సీనియర్ నాయకులు ఈ గోవింద్ గౌడ్ విన్నర్ జట్టు హంటర్ - 11 జట్టుకు రూ.10000,రన్నర్ జట్టు ఫ్రీడమ్ టైగర్స్ జట్టుకు రూ.5000 రూపాయలు అందించారు.అదేవిధంగా విజేతలకు షీల్డ్ లను టీడీపీ యువ నాయకులు బాగోడి రాము, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షీల్డ్ లను తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడి వీరేష్ అందించారు.ఈ సందర్భంగా యువ నాయకులు రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు.అదే విధంగా యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలని అన్నారు.అదేవిధంగా వేసవి సెలవుల్లో స్వర్గీయ ఈ.అనసూయమ్మ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ మే నెలలో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు భువనేష్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, టిడిపి మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్,బాగోడి రాము, పీరన్న, మల్లి, తిక్క స్వామి, జనసేన కన్వీనర్ అశోక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కబీర్ సాబ్,యువ నాయకులు గిరి,వలి బాషా, శాలి అమాన్, ఆర్గనైజర్లు శీను, సిద్దార్థ,మల్లయ్య, గౌస్, కేస్వి మల్లయ్య, క్రీడాభిమానులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంచలనం రేపిన కేసులో ఐదుగురు అరెస్టు

**తెనాలి పల్లె వెలుగు:**
పట్టణంలో సంచలనం రేకెత్తించిన హత్య కేసులో ఐదుగురు నిందితులను త్రీ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 9న నందులపేటకు చెందిన ఎసి మెకానిక్ షేక్ ఫయాజ్ అహ్మద్(52) హత్యకు గురైన సంగతి తెలిసిందే. కుమారుడు షేక్ లూపే ఎలాహే ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసులో ఆరుగురు నిందితు లను గుర్తించారు. వారిలో ఐదు గురిని ఆది వారం అరెస్టు చేశారు. పట్టణ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్లో సిఐ ఎస్ సాంబ శివరావు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నందులపేటకు చెందిన షేక్ ఫయాజ్అహ్మద్ ఏసి మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. గతంలోనే అతని భార్య మృతి చెందగా 2016లో టీచర్స్ కాలనీలో వ్యభిచారం నిర్వహించే పల్లప్రోలు హిమబిందు అలియాస్ మాధవితో పరిచయం ఏర్పడింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పన్ను వసూళ్లకు మూడు ప్రత్యేక బృందాలు**

**దీర్ఘకాలిక బకాయిదారుల ఆస్తుల సీజ్, జప్తు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్ను మొండి బకాయిదారులపై ఇకపై కఠినంగా వ్యవహరించాలని, ఇప్పటివరకు ఇచ్చిన గడువులు, ఉదాసీనత వైఖరి ఇక చాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులకు స్పష్టం చేశారు. ఆదివారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో పన్ను వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా ముందుకు సాగాలంటే నిధుల లభ్యత కీలకమని, అందుకు మొండి బకాయిల వసూళ్లు తప్పనిసరిగా జరగాలని కమిషనర్ స్పష్టం చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అగ్ర మొండి బకాయిదారుల జాబితా సిద్ధం చేసి, వారి ఆస్తుల సీజ్, జప్తుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం ప్రత్యేకంగా మూడు బృందాలు ఏర్పాటు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్‌ఓ జునైద్ ఒక బృందంగా, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓ స్వర్ణలత మరో బృందంగా, కార్యదర్శి నాగరాజు, ఆర్‌ఓ వాజీద్ ఇంకో బృందంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ బృందాలకు ఆర్‌ఐలు, ఏఆర్‌ఐలు, అడ్మిన్‌లు సహాయకులుగా ఉండాలని సూచించారు. ప్రతి బృందం ఉదయం రెండు, సాయంత్రం రెండు చొప్పున రోజుకు మొత్తం పన్నెండు ఆస్తులను సీజ్ చేసి, జప్తు ప్రక్రియను కొనసాగించాలని కమిషనర్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ఎస్‌ఈ రమణమూర్తి, రెవెన్యూ అధికారులు జునైద్, వాజీద్, ఎంహెచ్‌ఓ నాగప్రసాద్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ఆర్‌ఐలు, ఏఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి







**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

డిఐజి, కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# కొలనుభారతిలో ఏర్పాట్ల పరిశీలన







పల్లె వెలుగు శ్రీశైలం.

శ్రీశైల దేవస్థాన దత్తత దేవాలయమైన కొలనుభారతి క్షేత్రంలోని సరస్వతి ఆలయంలో ఈ నెల 23వ తేదీన వసంత పంచమి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగనున్నది.ఈ నెల 10వ తేదీన నందికొట్కూరు గౌరవ శాసనసభ్యులు శ్రీ గిత్తా జయసూర్య వారి ఆధ్వర్యములో కొలనుభారతిలో సమన్వయ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ. నాగజ్యోతి, జిల్లా దేవదాయశాఖ అధికారి మోహన్, తహశీల్దార్ ఉమారాణి,గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, విద్యుత్ శాఖ ఏడి రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.సదరు సమావేశంలో తీసుకున్న అన్ని నిర్ణయాల మేరకు కొలనుభారతిలో ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా పలువురు దేవస్థానం అధికారులు. పలువురు వైదిక సిబ్బంది ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ పరిశీలనలో అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు వై. విజయకుమారస్వామి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి మరియు వసంత పంచమి మహోత్సవ ప్రత్యేక అధికారి యం. ఫణిధర ప్రసాద్,డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ /సి) సుబ్బారెడ్డి, అమ్మవారి అర్చకులు పవన్‌కుమార్‌శర్మ, సహాయ ఇంజనీర్లు, సహాయ స్థపతి, ఉద్యానవన అధికారి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వసంతపంచమి రోజున సరస్వతీ అమ్మవారికి జరిపించాల్సిన ఆయా పూజాదికాలు, నివేదనలు, సామూహిక అక్షరభ్యాసాలు గురించి మొదలైనవాటి వైదిక సిబ్బంది చర్చించారు.తరువాత భక్తులకు దర్శనం క్యూలైన్ల ఏర్పాటు, సామూహిక అక్షరభ్యాసార నిర్వహణ ఏర్పాట్లు, ఉత్సవం రోజున పుష్పాలంకరణ, మంచినీటి సదుపాయం, అన్నప్రసాద వితరణ, వాహనాల పార్కింగు ఏర్పాట్లు, సూచికబోర్డుల ఏర్పాటు, శౌచాలయాల ఏర్పాటు మొదలైన ఏర్పాట్ల గురించి అధికారులు పరిశీలించారు.కాగా కొలనుభారతీదేవి ఆలయం రాష్ట్రంలోని ఏకైక సరస్వతీదేవి ఆలయంగా ప్రసిద్ధమైంది.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, యుగపురుషుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా నిర్వహించారు

బద్వేల్ జనవరి 18 (పల్లె వెలుగు)





బద్వేలు పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బద్వేలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ గారు, బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ రితీష్ కుమార్ రెడ్డి గారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ గారి సేవలు, ప్రజాస్వామ్యానికి చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిశ్రీ బొజ్జ రోసన్న గారు స్టేట్ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, మండల సొసైటీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు.అలాగే పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్ గారికి ఘన నివాళులర్పించారు. ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే మహానేత ఎన్టీఆర్ గారి సిద్ధాంతాలు ఎప్పటికీ మార్గదర్శకమని నాయకులు ఈ సందర్భంగా అన్నారు.

# దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూణే భక్తుల సందడి





రుద్రవరం.పల్లె వెలుగు:

ప్రముఖ దేవాలయం దొర్వి లక్షనరసింహస్వామి ఆలయంలో మధ్యప్రదేశ్ కు చెందిన పూణే భక్తులు సందడి చేశారు. ఆదివారం రుద్రవరం సమీపంలో వెలిసిన దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దాదాపు 400 మంది పైగా ఇస్కాన్ భక్తులు నరసింహ స్వామిని దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. దొర్వి లక్ష్మీ నరసింహ స్వామి పురాతన ఆలయాన్ని పునర్ నిర్మాణం చేపట్టిన తర్వాత ఆలయాన్ని ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు సందర్శించుకుంటున్నారు. నిత్యం నీరు ప్రవహించే కోనేరు, అనేక రూపాలలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలు జలపాతాలతో దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులకు కనువిందు చేస్తుంది.

# 7 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్.

**రూ 21,750 నగదు. 5 బైకులు స్వాధీనం.**



రుద్రవరం. పల్లె వెలుగు:

మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఆలమూరు నుంచి చిత్రేనిపల్లె వెళ్లే రోడ్డు సమీపంలోని ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా ఆలమూరు గ్రామానికి చెందిన 7 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ 21,750 నగదు 5 బైకులు 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

# యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

**38 వ వార్డు వైయస్ ఆర్ నగర్ టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గ రాముడు.**






పల్లె వెలుగు మిర్యాల జిల్లా బ్యూరో.

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మరపురాని మహానేత యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగువారి హృదయాల్లో నిలిచిపోయారని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టిడిపి ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు. ఆదివారం స్వర్గీయ నందమూరి 30 వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా బుగ్గ రాముడు మాట్లాడుతూ రాయలసీమ కరువు ప్రాంతానికి తెలుగు గంగ ప్రధాన కాలువలు నిర్మించి రాయలసీమ ప్రజల్లో నందమూరి తారక రామారావు నేటికీ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. తెలుగు జాతిని విశ్వవిఖ్యాతాము చేసిన మహానేత నందమూరి అని ఆయన కొనియాడారు.... ఈ కార్యక్రమంలో యువ నాయకుడు తాటికొండ మహేష్ బాబు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 19-01-2026

# గుర్తింపు లేని అగస్త్య జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి సంఘం




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 18



ఎమ్మిగనూరు పట్టణంలోని అగస్త్య జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య ,యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల నాయకులు శేఖర్ నాయుడు, ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు ,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని ఎద్దుల మార్కెట్ దగ్గర ఏర్పాటు చేసినటువంటి అగస్త్య ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ అనుమతులు లేకుండా ముందస్తు అడ్మిషన్లకు పట్టణంలో ప్రచార ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేసి విద్యార్థులను మరియు విద్యార్థి, తల్లిదండ్రులు తప్పుడు అనుమతుల పేరుతో మభ్యపెడుతూ ఐఐటి, జేఈఈ ,మెయిన్స్ ,నీట్ ల పేర్లతో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే, వేలకు వేలు ఫీజులు పెట్టి విద్యార్థులను మోసం చేస్తున్నారని, అగస్త్య ప్రైవేట్ జూనియర్ కళాశాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు రాలేదని ఈ విషయాన్ని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు గమనించాలని , ఇటువంటి తప్పుడు ప్రచారాలతో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న అగస్త్య ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్యం అయినా, కే సతీష్ చంద్ర పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఇటువంటి కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యన్, రాజు ,సందీప్, నవీన్, చిన బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా వైద్య శిబిరం

వెల్దండ జనవరి 17 పల్లె వెలుగు దినపత్రిక :



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కార్యకర్తలు గజమాలతో సత్కరించి, శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ , ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సర్పంచ్ లు సత్తూరి ప్రసాద్ గౌడ్, మొత్తాల రమేష్, వెల్దండ ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, రంగనాథం, మట్ట భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నం హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# మండల ఉపసర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడికి సన్మానం

వెల్దండ జనవరి 17 పల్లె వెలుగు దినపత్రిక:



వెల్దండ మండల ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడుగా ఇటీవల ఎన్నికైన బండోనిపల్లి ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్ యాదవ్ ను గ్రామస్తులు ఘనంగా సన్మానించి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలం లోని 32 గ్రామపంచాయతీలకు ఉప సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడుగా అల్వాల్ ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకై ప్రజాసేవలో నిరంతరం కృషి చేసే ఆయన జీవితంలో మరిన్ని ఉన్నత పదవులను అనుభవించి ఆస్వాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెంది యమున రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వావిళ్ళ మల్లయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు నందమూరి తారక రామారావు





**ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.**
**ఎన్టీఆర్ రూపంలోనే దైవం చూసిన ప్రజలు.**
**తెలుగు ప్రజల అభ్యున్నత కోసమే తెలుగుదేశం పార్టీ.**
**రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోనిలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవేంద్రప్ప, నెట్టేకల్ మహేష్ యాదవ్ లు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ లోనే దైవాన్ని చూసుకున్న తెలుగు ప్రజలని,దేశంలో తెలుగు ప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ ఏర్పడిందని వారు తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీల పక్షపాతిగా వ్యవహరిస్తూ బలహీన వర్గాల ప్రజలకు కూడుగూడుగుడ్డ కల్పించిన మహానేత అని గుర్తు చేశారు.'సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్లు' అనే నినాదంతో ప్రజా పాలన అందించిన ఎన్టీఆర్ కలియుగంలో ప్రజలకు కనిపించిన దేవుడిలాంటి నాయకుడన్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముని రూపంలో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అటువంటి మహానేత మన ఆంధ్ర రాష్ట్రంలో జన్మించి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు. ఆయన మరణించి నేటికి 30 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించామని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రూ.2కే కిలో బియ్యం పథకం, పేదల గృహ నిర్మాణం, మహిళలకు ఆస్తి హక్కులు, మండల వ్యవస్థ వంటి విప్లవాత్మక సంస్కరణలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెట్టేకల్ వీరారెడ్డి, చాగి విరుపాక్షి రెడ్డి, సంతే కూడ్లూరు సోమన్న, మహాలింగప్ప, నారాయణగుంత మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, మండగిరి పరమేష్, తంగరడోన ఎంపీటీసీ నరసప్ప, ధనుంజయ, పెద్ద హరివాణం ఉసేనప్ప, చిన్న గాదిలింగప్ప, చిన్న రంగస్వామి, చిన్న పెండేకల్ వేణుగోపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాల ముగింపు

పల్లె వెలుగు శ్రీశైలం..





శ్రీశైల మహా క్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీ నుండి నిర్వహిస్తున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ముగియనున్నాయి. ఈ ఉత్సవాల ముగింపులో భాగంగా ఈ రోజు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. **అశ్వవాహనసేవ** ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు అశ్వవాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై వేంచేబుచేయించి ప్రత్యేక పూజాదికాలు చేయబడుతాయి. తరువాత ఆలయప్రాంగణంలో ప్రాకారోత్సవం నిర్వహించబడుతుంది. పుష్పోత్సవం – శయనోత్సవం. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకారమండపం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్లకు పుష్పోత్సవం జరిపించబడుతుంది.ఈ పుష్పోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లకు కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లగులాబీలు, పసుపు గులాబీలు, ఎర్రమందారం, తెల్లమందారం, ముద్దమందారం, నందివర్ధనం, గరుడవర్ధనం, కనకాంబరాలు, సుగంధాలు (లిల్లీపూలు), పసుపుచేమంతి, ఊదాచేమంతి, తెల్లచేమంతి, ఎర్రగన్నేరు, తెల్లగన్నేరు, దేవగన్నేరు, ముద్దగన్నేరు, మొదలైన 20 రకాలకు పైగా పుష్పాలు, బిల్వం, మరువం మొదలైన పలు రకాల పత్రాలతో స్వామిఅమ్మవార్లను విశేషంగా అర్చించడం జరుగుతుంది.అదేవిధంగా అరటి, తెల్లద్రాక్ష, నల్లద్రాక్ష, దానిమ్మ, బత్తాయి, కమల, జామ, ఖర్జూరం, యాపిల్, పైనాపిల్, మొదలైన 11 రకాల ఫలాలు కూడా నివేదించబడుతాయి.తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి శయనోత్సవం జరిపించబడుతుంది.కాగా ఈ శయనోత్సవానికిగాను ఆలయప్రాంగణములోని స్వామివార్లశయన మందిరానికి విశేష పుష్పాలంకరణ చేయబడుతుంది.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



ఫోటో రైట్ అప్:ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్యకర్తలు...





పల్లెవెల్లుగు కోసిగి:

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి,తెలుగు జాతి ఆరాధ్య దేవుడు,విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం కోసిగి మండల కేంద్రంలో స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లిపాడు రామిరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు జాతి కృతిని కండం తరాలుగా వ్యాపింపజేసిన నేత అని రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతినిధిగా క్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అని ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు అదేవిధంగా ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు..కొత్తగా రాజకీయాల్లోకి అడుగులు వేస్తున్న యువతకు ఎన్టీఆర్ ఒక మార్గదర్శి అని వారీ ఆశయాలు, ఆలోచనలు ఎప్పుడు ప్రజల అభివృద్ధికి అని ఆయన అన్నారు.. అలాగే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకోరావడానికి యువతరం ముందుండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు,నాయకులు కూడా పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# పల్లె వెలుగు దినపత్రిక కథనానికి స్పందన








క్రికెట్ ఆడదానికా కొట్లాడు కోవదానికా
క్రికెట్ క్రీడా కాస్త కొట్లాటకు దారితీసింది.
క్రీడా స్ఫూర్తిని మరచిన నిర్వాహకులు.
నిర్వాహకులు నిర్లక్ష్యమే క్రీడలకు అంతరాయం.
వసూలు చేసిన ఫీజు డబ్బులు ఎక్కడ.
వినోదం పేరుతో పరిపాటిగా మారిన వసూళ్ల దందా.
ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు.
పల్లె వెలుగు దిన పత్రిక లో ప్రత్యేక కథనం.

**ఆదోని (పల్లె వెలుగు):**
నిర్వాహకుడి ఏకాభిప్రాయం వల్లే క్రీడలు దారి తప్పాయని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సాఫీగా జరగాల్సిన క్రీడలు కాస్త రసవత్తరంగా మారి ఫైనల్ మ్యాచ్ రద్దు అయ్యేంత స్థితికి చేరింది. క్రీడలు అంటే ఎంతో స్ఫూర్తితో, క్రమశిక్షణతో క్రీడాకారులు ఆటల పోటీల్లో పాల్గొనాల్సి ఉన్న అందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అలాంటి వారి పైన నిర్వాహకులు ముందుగానే గుర్తించి అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు చర్యలు తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానీ అందుకు విరుద్ధంగా ఆదోని మున్సిపల్ మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని చెప్పవచ్చు. శనివారం పల్లె వెలుగు దినపత్రిక లో " క్రికెట్ కొట్లాట" అనే కథనం రావడంతో శనివారం జరిగిన మ్యాచ్ చినుకు చినుకు చిత్తడిగా మారినట్లు క్రీడాకారుల మధ్య మాటల యుద్ధం చెలరేగి ఘర్షణకు దారి తీసింది.అక్కడే ఉన్న నిర్వాహకులు గమనించి వెంటనే స్పందించడానికి ప్రయత్నించినప్పటికీ క్రీడాకారులు ఎవరి స్థాయిలో వారు విమర్శలు చేసుకొని దూషణ కు దిగారు. దీంతో నిర్వాహకులు చేతులెత్తేయడంతో కొంతసేపు ఆటకు అంతరాయం కలిగింది. వెంటనే అక్కడికి వచ్చిన సీనియర్ క్రికెట్ ప్లేయర్ జనసేన ఇన్చార్జ్ మల్లప్ప తనదైన శైలిలో స్పందించి క్రీడాకారులను శాంతింపజేసి శాంతియుతంగా మ్యాచ్ జరిగే విధంగా కృషి చేశారు. కానీ ఇక్కడితో సమస్య సర్దు మనగిందంటే అది ఏమాత్రం కాదు అని చెప్పవచ్చు. ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉన్నప్పటికీ ఆదివారం ఉదయం సెమీ ఫైనల్ మ్యాచ్‌లో ఫైర్ బాల్స్11, కల్లుబావి మరియు ఆదోని ఏబీసీ స్టార్స్ జట్ల మధ్య బౌలర్ విషయంలో తలెత్తిన వివాదం ముదిరి పాకాన పడింది. ఇరు జట్ల మధ్య వాదోపవాదాలు జరుగుతుంటే, వాటిని పరిష్కరించడంలో నిర్వాహకులు పూర్తిగా విఫలమయ్యారు. గతంలోనూ ఒక ఇన్నింగ్స్ ముగియక ముందే మ్యాచ్‌ను మరుసటి రోజుకు వాయిదా వేయడం వంటి నిర్ణయాలు క్రీడాకారులను విస్మయానికి గురిచేశాయి.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి అనుకుంటే ఈ నిర్వాహకుడి వ్యవహారం వల్ల ఘర్షణ వాతావరణానికి తెరలేపుతున్నాయంటే ఏ స్థాయిలో ఆదోనిలో క్రికెట్ స్ఫూర్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. వివాహకుడి పై గతంలో కూడా ఇదే స్థాయిలో విమర్శలు కూడా వెల్లువెత్తాయి.ఇటు సోషల్ మీడియాలో కూడా నిర్వాహకులపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నయి. ఆదివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో ఆదోని రెండవ పట్టణ పోలీసులు కలగజేసుకోకుండా ఉంటే ఎక్కడికి దారి తీసేదోనని స్థానిక ప్రజలు, ప్రేక్షకులు చర్చించుకున్నారు. రెండవ పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి తన సమయస్ఫూర్తితో అక్కడున్న క్రీడాకారులకు తనదైన శైలిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం క్రీడలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో ఒక్కసారిగా గ్రౌండ్ మొత్తం నిర్మాణస్యంగా మారింది. "నిర్వాహకుడి నిర్లక్ష్యమే క్రీడలకు అంతరాయం"ఆదోనిలో క్రీడాకారులను ఆసరాగా చేసుకుని గత ఎన్నో ఏళ్లుగా నిర్వాకుడు తనదైన శైలిలో వసూలు చేస్తూ క్రీడా స్ఫూర్తి కి తీరని మచ్చగా మిగిలారని క్రీడాకారుల నుండి బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం ఆయన ఆదాయం కోసం మాత్రమే ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు తప్ప క్రీడాకారులకు ఎలాంటి లాభం లేదని, ఎంట్రీ ఫీజులతో వేలకు వేలు వసూలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారే గాని క్రీడాకారుల నైపుణ్యాన్ని మాత్రం గ్రహించలేకపోతున్నారు. ఇప్పటికైనా నిర్వాహకుడి తీరు మారకపోతే భవిష్యత్తులో క్రీడాకారులకు తీరని మచ్చగా మిగులుతుందని చెప్పవచ్చు.ఆదోని మున్సిపల్ మైదానంలో జరుగుతున్న క్రీడలకు పూర్తి బాధ్యత నిర్వాహకుడి పై ఉన్న విషయాన్ని ఆయన మరిచి ఏకాభిప్రాయాలతో క్రీడా స్ఫూర్తి కి లేని ద్రోహం చేస్తున్నారని, కావున ఆదోనిలో ఉన్న సీనియర్ క్రికెటర్లు అంతా కూడా దీనిపై దృష్టి సాధించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనను చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సీనియర్ క్రికెటర్లు భావిస్తున్నారు.క్రీడాకారుల నుండి వచ్చిన లక్షల ఫీజుల్లో క్రీడాకారులకు ఎలాంటి మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయారని నిర్వాకుడు పై క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకుల వినోదం పేరుతో ఇలాంటి క్రీడలు నిర్వహించడం సరైన పద్ధతి కాదు అని ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు సరైన సమయంలో అక్కడికి చేరుకొని వారి పద్ధతుల్లో కౌన్సిలింగ్ నిర్వహించడం వల్ల పెద్ద గండమే తప్పిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఎవరైనా క్రీడలు నిర్వహించే వారు క్రీడాకారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తే అలాగే వారికి కల్పించాల్సిన వసతులు కల్పిస్తే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవని తెలుస్తుంది.ఏది ఏమైనా ఆదివారం పెద్ద గండమే తప్పింది.

## సింగల్ ఫేస్ కరెంటుతో ప్రజల ఇబ్బందులు.



**కేసముద్రం, జనవరి 18(పల్లె వెలుగు)::**
గత 30, 35 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ నగర్ ఏర్పడిన దగ్గర నుండి సింగల్ ఫేజ్ కరెంటుతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేసముద్రం మున్సిపల్ సిపిఎం కార్యదర్శి తాటికాయల యాకయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి జల్లే జయరాజు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామసభలలో వినతి పత్రాలు, గ్రామసభ తీర్మానం చేసినా కూడా కరెంటు సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మూడు వీధులలో మాత్రమే డబుల్ ఫేజ్ కరెంటు ఉంటుందని, మిగతా బజార్లలో సింగిల్ ఫేజ్ కరెంటు ఉండడం వల్ల ఇండ్లలో లైట్లు సరిగా వెలగడం లేదని, సింగల్ ఫేజ్ కరెంటు వల్ల ఇళ్లల్లో ఫ్యాన్లు కాలిపోతున్నాయని, వీధిలైట్లు వేసినప్పటి నుంచి లైట్లు కాలి పోయేంతవరకు ఆన్ చేసి ఉండడంవల్ల కరెంటు వృధా అవుతుందని, తక్షణమే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది స్పందించి ఎన్టీఆర్ నగర్ లో కరెంట్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి ఐలయ్య, వీరయ్య, చీపిరి వెంకన్న, లౌడియా పర్శ, బాదావత్ శాంతి, బిర్రు యాకమ్మ, లింగాడపు కొమురమ్మ, పాల్వాయి జయమ్మ, లింగాడపు సునీత, మట్టే ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం లేదు, పెళ్లి కాదని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**కేసముద్రం, జనవరి 18(పల్లె వెలుగు)**



తాను వికలాంగుడినైనందుకు ప్రభుత్వ ఉద్యోగం రాలేదని, వివాహం కూడా కావడం లేదని మనస్థాపంతో కేసముద్రం మున్సిపల్ పరిధిలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం స్టేషన్ కు చెందిన సంగ సతీష్(40) జన్మతః వికలాంగుడు, ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం గురించి ప్రయత్నిస్తున్నాడని, తనకి మంచి జాబ్ లేకపోవడం, తను వికలాంగుడు కావడంతో తనకి పెళ్ళి సంబంధాలు రావడం లేదని కొన్ని రోజులుగా బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది శనివారం ఉదయం తన ఇంటి వెనుకాల గడ్డి మందు తాగి వాంతులు చేసుకోగా, అది గమనించిన మృతుడు సతీష్ తండ్రి నర్సయ్య వెంటనే మహబుబాబాద్ లోని పొనుగోటి ప్రైవేటు హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి 10 గంటల సమయంలో చనిపోయాడని, మృతుడి తండ్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో జిల్లా కిలక పదవులు..!

ప్రధాన కార్యదర్శిగా రవికుమార్.
జిల్లా కోఆర్డినేటర్ లగా..
సుభాష్, సుబ్బారావు..



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాటి రవికుమార్ | జిల్లా కోఆర్డినేటర్ కొండపల్లి సుభాష్ | జిల్లా కోఆర్డినేటర్ చీదెళ్ల సుబ్బారావు

**బద్వేల్ జనవరి 18(పల్లె వెలుగు)**
రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం కార్యవర్గంలో కడప జిల్లా బద్వేల్ పట్టడానికి చెందిన జర్నలిస్టులకు కీలక పదవులు వరించాయి. సూర్య నేటి దిన పత్రిక బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి చలపాటి రవికుమార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా కడప జిల్లా కోఆర్డినేటర్లుగా స్వతంత్ర ఛానల్లో విధులు నిర్వహిస్తున్న కొండపల్లి సుభాష్ కుమార్, టెన్ టీవీ రిపోర్టర్ చీదెళ్ళ సుబ్బారావు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం సభ్యుల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ ఆమోదంతో రాష్ట్ర అధ్యక్షులు కలం కౌంటర్ ఎడిటర్ చిట్టా రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయిలో కీలక పదవిలో బద్వేల్ పట్టణానికి చెందిన జర్నలిస్టులనునియమించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం జర్నలిస్టు వృత్తిలో కొనసాగే ఆర్యవైశ్య నిరుపేదలైన జర్నలిస్టులను గుర్తించి వారూ ఆర్థికపరమైన ఇబ్బందులు గురవుతున్నట్లు మా సంఘం దిష్టి తెచ్చిన యెడల వారిని సంఘం తరపున చేదోడువాదోడుగా వారి సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడుతుంది న్నారు. అంతేకాకుండా జర్నలిస్ట్ మిత్రుల వారి పిల్లలు విద్యాపరంగా ఆర్థిక సంవత్సరం ఏవైనా తలెత్తితే సంఘం తరఫున అయినా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సంఘం ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఏర్పాటు చేశామని పార్టీలకతీతంగా ముందుకు వెళ్లడమే ఈ సంఘం ప్రాధాన్యతస్తుందని ఆయన తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్ట్ ల సంక్షేమ కోసం రాష్ట్రస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేశామని అందులో భాగంగా రాష్ట్ర కార్యవర్గంలోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లా బద్వేలు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్ ను కడప జిల్లా కోఆర్డినేటర్గా స్వతంత్ర జర్నలిస్ట్ కొండపల్లి సుభాష్ కుమార్ కడప జిల్లా అదనపు కోఆర్డినేటర్ గా 10టీవీ జర్నలిస్ట్ చీదెళ్ల సుబ్బారావు నియమించామని అన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సంఘం సంఘంలో రాష్ట్రంలో కీలక పదవుల లో నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, కడప జిల్లా కోఆర్డినేటర్లు కొండపల్లి సుభాష్ కుమార్, చీదేళ్ల సుబ్బారావు రాష్ట్ర అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిధిలో ఆర్యవైశ్యుల జర్నలిస్టుల సంక్షేమ సంఘం కోసం మా వంతు బాధ్యతగా సంఘం కీర్తి ప్రతిష్టలు పెరిగేందుకు కృషి చేస్తామని అదేవిధంగా రామన్న రోజులు జిల్లాలలో పర్యటించి తోటి జర్నలిస్ట్ మిత్రులను కలిసి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నిర్వహించబోయే కార్యక్రమాలను విధివిధానాలను వివరించి జిల్లా స్థాయిలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## సిపిఐ వందేళ్ల భారీ బహిరంగ సభకు బయలుదేరిన కామ్రేడ్ లు, కార్యకర్తలు.



**కేసముద్రం, జనవరి 18(పల్లె వెలుగు)**




స్వాతంత్ర్యం పూర్వం నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు కేసముద్రం నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు 150కి పైగా నాయకులు ఖమ్మం బయలుదేరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ లు తెలిపారు. వీరితో పాటు నాయకులు కాసు సాయి చరణ్, వడ్డేబోయిన లక్ష్మీనరసయ్య, చొప్పరి వెంకటయ్య, దాసరి సాయిలు, పూజారి రవి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**నందవరం పల్లె వెలుగు జనవరి 18**



నందవరం మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ తారకరామారావు 30 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందవరం టీడీపీ అధ్యక్షులు కాశీంవలి మాట్లాడుతూ.టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అన్నారు. అన్న అందించిన అభివృద్ధి, సంక్షేమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువరన్నారు. అయన అడుగు జాడల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . మంత్రి నారా లోకేష్ కొనసాగుతూ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి లాంటి నాయకులను ప్రజల్లో మమేకం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల ప్రధాన కమిటీ సభ్యులు, టీడీపీ అనుబంధ సంఘాలు, గ్రామ టీడీపీ గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 19-01-2026

## ఎన్టీ రామారావు 30 వర్ధంతి



**నందవరం పల్లె వెలుగు జనవరి 18**

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న సమక్షంలో మన యుగపురుషుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీ రామారావు 30 వర్ధంతి నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు ఎన్టీ రామారావు అంటే ఒక బ్రాండ్ ఒక టిడిపి పార్టీ అంటేనే ఆయన ఒక మహానుభావుడు పెట్టిన పార్టీ ఇప్పుడు వరకు ఒక పసుపు జెండా ఎగురుతుంది అంటే ఎన్టీరామారావు బడుగు బలహీనులకు పెట్టిన పార్టీ టిడిపి పార్టీ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఈరోజు ఒక నేషనల్ లో పార్టీ ఉన్నదంటే ఎన్టీరామారావు ఘనత ఆయన స్థానంలో ఒక లెజెండ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు టిడిపి పార్టీని మరువలేని వ్యక్తిగా తీర్చిదిద్దిన పసుపు జెండాను మన నారా చంద్రబాబునాయుడు ఆయన తనయుడు నారా లోకేష్ టిడిపి పార్టీని బలోపేతం చేసి నాయకులకు కార్యకర్తలకు ధైర్యాన్ని నింపుతూ పసుపు జెండా అంటేనే కార్యకర్త అని పిలుపునిచ్చిన నారా లోకేష్ వాళ్ళ తాత అడుగుజాడల్లో నడుస్తున్న ఒక బ్రాండ్ నారా లోకేష్ మన ఎమ్మిగనూరు గడ్డమీద పసుపు జెండా రెపరెపలాడుతుందంటే మన టైగర్ మోహన్ రెడ్డి ఆయన తనియుడు ఎమ్మిగనూర్ గడ్డమీద పసుపు జెండాను రెపరెపల ఆడించిన వ్యక్తి జయ నాగేశ్వర్ రెడ్డి ఆయన అడుగుజాడల్లో మన కనకవీడు టిడిపి నాయకుడు ఇన్చార్జి అధ్యక్షుడు డబ్బా ఈరన్న సమక్షంలో ఎన్టీ రామారావు గారు టిడిపి పార్టీ నందు 30 వవర్ధంతి సందర్భంగా పార్టీ నందు ఘన నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు

**-లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**
**-మహిళలకు వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీ**
**-అభివృద్ధిసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**



**హుస్నాబాద్, జనవరి 18 (పల్లె వెలుగు):**

హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం స్వర్ణకారుల సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి చెందిన 8, 9, 17, 18, 19 వార్డుల్లోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అదే సమయంలో మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా 3520 మంది మహిళలకు కోటి 13 లక్షల రూపాయల విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ పథకం మహిళల జీవితాల్లో భద్రత, ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంలో కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. మహిళల గౌరవం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. పేదల ఇంటి కలను నిజం చేయడమే కాకుండా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకాల ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డితో పాటు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

# క్రికెట్ కొట్లాట





**నిర్వాహకుల తీరుపై ప్రేక్షకులు అసంతృప్తి.**
**హద్దులు మీరుతున్న ఆటల పోటీలు.**
**జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు.**
**స్వలాభాల కోసం ప్రేక్షకుల మనోభావాలతో ఆటలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

క్రీడలు అంటేనే మానసిక ఉల్లాసం అలాంటి క్రీడలు హద్దులు మీరితే పరిస్థితి ఎక్కడ వరకు వెళ్తుందో ఎవరు కూడా ఊహించరు. క్రీడాకారుల్లో ఆటలతో పాటు క్రమశిక్షణతో కూడిన ఆటలాడినప్పుడే అసలైన విజయం సొంతం అవుతుంది. మరి అలాంటి క్రీడలు ఒక్కసారిగా హద్దులు మీరి తారాస్థాయికి చేరితే పరిస్థితి ఎలా ఉంటాయో ఊహించలేము. సరిగ్గా అదే మున్సిపల్ మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో క్రీడాకారుల మధ్య ఆటగాళ్ల విషయంలో ఒకరికొకరు వాదోపవాదనాలకు దిగారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణం ఉన్న మున్సిపల్ మైదానంలో ఆదోని చాంపియన్ ట్రోఫీ 2026 క్రికెట్ పోటీలు నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం జరగాల్సిన సెమీఫైనల్ మ్యాచ్లో క్రీడాకారుల మధ్య చోటు చేసుకున్న ప్లేయర్స్ విషయంలో గందరగోళంగా మారిందని చెప్పవచ్చు. నిలిచిపోయిన సెమీఫైనల్ మ్యాచ్ శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్, ప్లేయర్ల విషయంలో తలెత్తిన విభేదాల కారణంగా గందరగోళంగా మారింది. జట్ల మధ్య సుదీర్ఘంగా సాగిన చర్చలు, వాగ్వివాదాల వల్ల మ్యాచ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టోర్నమెంట్ నిర్వాహకుడు ముజీబ్, జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప లు జోక్యం చేసుకుని ప్లేయర్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. క్రీడాకారులు పట్టు వీడకపోవడంతో మైదానంలో గంటల తరబడి ఉత్కంఠ నెలకొంది. ఈ టోర్నమెంట్‌లో ప్రారంభం నుంచి సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి మ్యాచ్‌కూ ఏదో ఒక వివాదం తలెత్తుతుండటం, వాటిని పరిష్కరించడంలో నిర్వాహకులు విఫలమవ్వడంపై క్రీడాభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేసినా, క్రీడాకారులు వినే పరిస్థితి లేకపోవడం గమనార్హం. మ్యాచ్‌లను వీక్షించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రేక్షకులు నిర్వాహకుల తీరుపై మండిపడుతున్నారు. సమయస్ఫూర్తిని కోల్పోయి ప్రతి మ్యాచ్‌కు ఇలాగే గొడవలు జరుగుతుంటే ఇక ఆట ఎప్పుడు చూస్తాం అని వారు ప్రశ్నిస్తున్నారు. సమయపాలన లేకపోవడం, గొడవలను నియంత్రించ లేకపోవడం నిర్వాహకుల అసమర్థతకు నిదర్శనమని ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి స్వలాభాల కోసం ప్రేక్షకులతో ఆటలాడుతున్నారని క్రికెట్ ను చూడడానికి వస్తున్న ప్రేక్షకులు ఆరోపణలు చేస్తున్నారు.

## నెల్లికుదురు నుండి కేసముద్రం రోడ్డు మరమ్మతులు తక్షణం చేపట్టాలి

**ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.**
**బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను డిమాండ్.**

**మహబూబాబాద్, జనవరి 18(పల్లె వెలుగు):**

మహబూబాబాద్ నియోజకవర్గంలోని నెల్లికుదురు మండల కేంద్రం నుండి కేసముద్రం మున్సిపాలిటీకి వెళ్లే ప్రధాన బీటీ రోడ్డు ప్రస్తుతం తీవ్ర దుస్థితిలో ఉందని, రోడ్డు అంతటా వందల సంఖ్యలో (సుమారు 1000 వరకు) పగుళ్లు, లోతైన గుంతలు, పూర్తిగా దెబ్బతిన్న భాగాలు కనిపిస్తున్నాయని, వాహనదారులకు, పాదచారులకు, ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, కూలీలు, అత్యవసర సేవల వాహనాలకు ప్రాణాపాయంగా మారిందని బీఎస్పీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి గుండా రోజు వేలాది మంది ప్రజల రాకపోకలకు కీలకమైన మార్గమనీ, అధికారుల నిర్లక్ష్యం, పాలకుల ఉదాసీనత కారణంగా ఇది "మరణ మార్గంగా" మారే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోందని, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుంతలు మరింత విస్తరించి, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగే అవకాశం అధికమైందనీ, ఇప్పటికే అనేక ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్న సంఘటనలు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిస్థితిపై మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తక్షణమే స్పందించి, రోడ్డు పరిస్థితిని స్వయంగా పరిశీలించి, అత్యవసర ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారంగా నాణ్యమైన బీటీ రోడ్డు నిర్మాణం చేయించి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వాలు అభివృద్ధి గురించి గొప్పగా మాట్లాడుతున్నప్పటికీ, మౌలిక వసతులైన రోడ్ల నిర్వహణలో వైఫల్యం, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రోడ్డు ప్రమాదంలో ఒక ప్రాణం కోల్పోతే, దానికి బాధ్యత ఎవరిది? ఈ ప్రశ్నకు ఇప్పుడే సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎప్పుడూ "ప్రజల జీవితం ప్రజల భద్రత"నే ప్రథమ కర్తవ్యంగా భావిస్తుంది. అందుకే ఈ రోడ్డు




సమస్యను రాజకీయ అంశంగా కాకుండా మానవతా, ప్రజా భద్రతా సమస్యగా ప్రభుత్వం గుర్తించి, వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తోందన్నారు. ఇంకా ఆలస్యం చేస్తే ప్రజల ఆగ్రహం తీవ్ర రూపం దాల్చుతుందని, అవసరమైతే ప్రజా ఉద్యమాలకు బీఎస్పీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ చట్టంపై 'ఇంటింటి ప్రచారం'

**జనవరి 18(పల్లె వెలుగు):**

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు, పేదలు, వృత్తిదారులకు పని కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం ప్రారంభమైంది. మోడీ ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని రద్దు చేయడం, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) పేరుతో కొత్త పథకాన్ని తేవడాన్ని నిరసించారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కొత్త చట్టం ఉందని ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం మామిడిపూడిలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, ఐద్వా, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గన్నారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం టోకూరు పంచాయతీలోని పలు గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యాన ప్రచారం నిర్వహించారు. ఆ పార్టీ జడ్‌పిటిసి సభ్యులు డి.గంగరాజు, సర్పంచ్ కిల్లో మొస్య, నాయకులు పాల్గన్నారు. జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయతీ మద్దులబంద గ్రామంలో ప్రచారం చేశారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం ఉత్తరాపల్లి, గాంధీనగర్, నిమ్మలపాలెం, తదితర గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యాన విస్తృత ప్రచారం నిర్వహించారు.

సోమవారం 19-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



## ఆదోనిలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు







**తెలుగుజాతి ఆత్మగౌరవం, విశ్వవిఖ్యాత నటుడు.**

**నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి.**

**ఆదోని (పల్లె వెలుగు)**

సందర్భంగా ఈరోజు ఆదోనిలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఆదోని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొంక మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఆదోనిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సేవా కార్యక్రమాలు అనంతరం స్థానిక ప్రభుత్వ లేడీస్ హాస్పిటల్ (ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి) నందు రోగులకు పాలు, పండ్లు మరియు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ"అన్న ఎన్టీఆర్ చెప్పిన సూక్తులు, వారి ఆశయాలు మాకు ఎప్పటికీ ఆదర్శం" అని తెలిపారు.పాల్గొన్న ముఖ్య నాయకులు ఉమాపతి నాయుడు (సీనియర్ నాయకులు)మారుతి నాయుడు రంగస్వామి నాయుడు బి. తిమ్మప్ప (టౌన్ ప్రెసిడెంట్) శివప్ప (మండల ప్రెసిడెంట్) ఆరెకల్ రామకృష్ణ (రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్)మరియు లక్ష్మీనారాయణ, గణేకల్లు విరుపాక్షి, జయరామ్, సుబ్బు, పాండవగల్లు అయ్యన్న, బసన్న, గణేకల్లు రంగస్వామి, జిసి బంగారయ్య, ఎం తాయప్ప, పిసి హనుమంత్ రెడ్డి, ఎం బంగారయ్య, చిన్న విరుపాక్షి తదితర నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.జై ఎన్టీఆర్ జై తెలుగుదేశం.

## గ్రేటర్ హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలపై ప్రభుత్వం ఫోకస్

**-యువ ఐపీఎస్ అధికారులకు కీలక బాధ్యతలు**

**-దీర్ఘకాలిక పరిష్కారాలే లక్ష్యం**

**-శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యం**



**హైదరాబాద్, జనవరి 18 (పల్లె వెలుగు):**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో కీలక విభాగాల్లో పలువురు యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులను నియమించింది.ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదివారం స్పందించారు. నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ముఖ్యమని, అందులో భాగంగానే నగర ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరిచిన యువ ఐపీఎస్ అధికారులకు ట్రాఫిక్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని డీజీపీ గుర్తుచేశారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ, అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని తెలిపారు.ఈ బదిలీలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండతో పాటు కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నారు. కొత్తగూడెం అదనపు ఎస్పీగా పనిచేసిన అవినాశ్ కుమార్‌ను హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా, ఉట్నూర్ అదనపు ఎస్పీగా ఉన్న కాజల్‌ను ట్రాఫిక్ డీసీపీగా నియమించారు. అలాగే జి. చందన దీప్తిని ఫ్యూచర్ సిటీ అదనపు కమిషనర్‌గా (అడ్మిన్ & ట్రాఫిక్), అభిషేక్ మహంతిని రాష్ట్రవ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాడాలి

**గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

**2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**నూతన సర్పంచులకు సన్మానం**

**సూర్యాపేట జనవరి 18 (పల్లె వెలుగు):**

గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి అన్నారు. జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం గౌడ ఉద్యోగుల సంఘం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బెల్లంకొండ రామ్మూర్తి అధ్యక్షతన 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన 39మంది గౌడ గ్రామ సర్పంచులను సన్మానించి మాట్లాడారు. పాలకులు బిసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ లు కల్పించాలని, మద్యం దుకాణాల్లో అన్నింటిని గౌడులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కృషిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కాంపాటి రాధాకృష్ణ, దేశ గాని పాపయ్య గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్, కోశాధికారి గుణ గంటి వెంకటేశ్వర్లు, మెంచ్ కనకమల్లు గౌడ్,పులుసు సాయిబాబా గౌడ్,అల్లాడి సత్యనారాయణ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తుమ్మల శ్రీనివాస్ గౌడ్, మొక్క.రమేష్ గౌడ్, లింగాల రవి, సురభి శ్రీధర్, తండ అంజయ్య గౌడ్, జలగం పురుషోత్తం గౌడ్, చౌగాని వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా గౌడ్, సుధగాని నాగేశ్వరావు గౌడ్, పులుసు వెంకటయ్య గౌడ్,రేసు శ్రీనివాస్ గౌడ్ కక్కిరేణి నాగయ్య గౌడ్, శనగాని వెంకన్న, గౌడ్



గుణగంటి వెంకన్న,గౌడ్,బెల్లంకొండ శ్యామ్ గౌడ్, చీకూరి అనిల్ గౌడ్ మహిళా నాయకురాలు రాంబాయి, ,అల్లాడి పద్మావతి,తండ పద్మ, దంతూరి అంజలి, భూపతి స్వరూప, కవిత, హేమలత,గౌడ జర్నలిస్ట్ లు గునగంటి సురేష్ గౌడ్,రాగిరి మల్లేష్ గౌడ్, ఉయ్యాల నర్సయ్య గౌడ్,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ గౌడ్,గుడిపూడి రామకృష్ణ గౌడ్,కాటం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో బీసీ జేఏసీ సభలో తీన్మార్ మల్లన్న గర్జన

**జనగామ, జనవరి 18 (పల్లె వెలుగు):**

జనగామలో నిర్వహించిన బీసీ జేఏసీ ఆత్మీయ అభినందన సభలో శాసన మండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న తీవ్ర స్థాయిలో గర్జించారు. రాష్ట్రంలో కుక్కలు, పందుల సంఖ్యకు లెక్కలు ఉన్నాయని, కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో స్పష్టమైన లెక్కలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ చైతన్యం పెరగాలని, బీసీలు తమ ఓటు విలువను తామే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర జనాభాలో దాదాపు అరవై శాతం ఉన్న బీసీలకు కేవలం ఇరవై మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటం అన్యాయమని తీన్మార్ మల్లన్న అన్నారు. రాజకీయ పార్టీల దగ్గర బీఫారాలు ఉండవచ్చని, కానీ ఓట్లు మాత్రం బీసీల దగ్గరే ఉన్నాయని స్పష్టం చేశారు. ఓటును అమ్ముకోవడం వల్లే బీసీలకు రాజకీయ బలం దూరమవుతోందని వ్యాఖ్యానించారు.ఆత్మగౌరవంతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, చివరి నిమిషం వరకు బీసీల హక్కుల కోసం తాను పోరాడుతూనే ఉంటానని మల్లన్న తెలిపారు. బీసీల అభివృద్ధికి ఖర్చు అయ్యేది బీసీల రక్తం, బీసీల శ్రమేనని అన్నారు. అయినా బీసీలకు తగిన న్యాయం జరగడం లేదని మండిపడ్డారు.నలభై రెండు శాతం రిజర్వేషన్ల అంశం ఏమైందని ప్రశ్నించిన ఆయన, ఇప్పుడు బీసీ రాజ్యం దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఏ పార్టీలో ఉన్నా బీసీలంతా ఏకం కావాలని, హక్కుల కోసం సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు.



## ఏదులాపురంలో రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**ఖమ్మం, జనవరి 18 (పల్లె వెలుగు):**

మున్నేరుపాలేరు లింక్ కాలువ, ఇంజినీరింగ్ కళాశాల పనులు ప్రారంభం.నర్సింగ్ విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషల బోధనపై సీఎం ప్రకటన.రేషన్ కార్డులు, భద్రాచలం ఆలయ అభివృద్ధిపై కీలక హామీలు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో దాదాపు రూ. 362 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్నేరు నుంచి పాలేరు లింక్ కాలువ పనులు, ఏదులాపురంలోని ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచిలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి, మద్దులపల్లిలో నూతన మార్కెట్ యార్డు, నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఏదులాపురం నర్సింగ్ కళాశాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని, నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.జపాన్, జర్మనీ వంటి దేశాల్లో నర్సింగ్ విద్యార్థులకు అత్యధిక అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. భాష ఒక్కటే అడ్డంకిగా మారుతున్న నేపథ్యంలో, జపనీస్, జర్మన్ భాషలను ఇక్కడి నర్సింగ్ విద్యార్థులకు బోధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. ఇప్పటికే అవసరమైన ఒప్పందాలు కుదిరాయని, త్వరలోనే నర్సింగ్ కళాశాలలకు ఆయా భాషలను బోధించే ఉపాధ్యాయులను పంపిస్తామని వెల్లడించారు.ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నిరుపేదలకు సేవలందించడం ఒక బాధ్యతగా భావిస్తూ నర్సింగ్ వృత్తిలో రాణించి దేశ ప్రతిష్టను మరింత పెంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే తప్పకుండా కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అలాగే అయోధ్య రామమందిరాన్ని తలపించే విధంగా భద్రాచలం రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పరిశీలించిన :కలెక్టర్

**హుజూర్ నగర్ జనవరి 17 (పల్లె వెలుగు):**



త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ మండలం లోని ముగ్ధమ్ నగర్ లో అగ్రికల్చర్ కాలేజీ కీ శంకుస్థాపన చేయు ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముగ్దమ్ నగర్ లో 126.కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ శంకుస్థాపన చేయు శిలాఫలకం ప్రదేశాన్ని పరిశీలించి చదును చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తదుపరి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సూర్యాపేట జిల్లా,మఠం పల్లి మండలం,మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం మట్టపల్లి పుణ్యక్షేత్రానికి రానున్నందున రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్ పి కె నరసింహ తో కలిసి మట్టపల్లి లో గవర్నర్ రాక ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానాన్ని పూలతో అందంగా అలంకరించాలని, గవర్నర్ దంపతులు గర్భగుడిలో పూజలు చేయుటకు తగిన ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను, ధర్మకర్తలను ఆదేశించారు. మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, కాలువలు, నది పరివాహక ప్రాంతం పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని, రోడ్ల పై ఎక్కడైనా గుంతలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరం ఉన్న చోట అప్రోచ్ రోడ్లు నిర్మించాలని, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉండడమే కాకుండా, అత్యవసర మందులు,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, గవర్నరు విశ్రాంతి తీసుకొనుటగాను గెస్ట్ హౌస్ శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, గ్రీన్ కార్పెట్లు, రెడ్ కార్పెట్లు పరవాలని, పూల మొక్కలతో దేవాలయాన్ని అందంగా అలంకరించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ హెలి ప్యాడ్, పార్కింగ్, ట్రాఫిక్,బందోబస్తు చూసుకోవాలని అలాగే వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఆదేశించారు. చివరిగా కలెక్టర్, ఎస్ పి లకు వేదపండితులు వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు అందజేశారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సోమవారం 19-01-2026


## బిహార్ అభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్




**హైదరాబాద్, జనవరి 18 (పల్లె వెలుగు):**
హైదరాబాద్‌లోని దేశ అభివృద్ధిలో బిహార్ ప్రజల పాత్ర కీలకం.కరోనా కాలంలో వలస కార్మికుల సేవలు మరవలేనివి. అభివృద్ధి చెందిన భారత్‌కు అభివృద్ధి చెందిన బిహార్ అవసరంటి హబ్‌లో నిర్వహించిన బిహార్ అభివృద్ధి సదస్సు ష్ట్రటష్ట్రశ్రీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం గౌరవంగా ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మౌలిక వసతుల రంగాల వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో బిహార్ ప్రజల శ్రమ కీలకమని ఆయన పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో తాను ఆరోగ్య మంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధిలో బిహారీ సమాజం చేసిన సేవలను ప్రత్యక్షంగా చూశానని ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. లాక్‌డౌన్ సమయంలో స్వగ్రామాలకు చేరుకునేందుకు వలస కార్మికులు పడిన కష్టాలు తనను తీవ్రంగా కదిలించాయని, వారి సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు.కరోనా అనంతరం వారి నైపుణ్యాలకు భారీగా డిమాండ్ పెరిగిందని, బియ్యం మిల్లులు, నూనె మిల్లులు, నిర్మాణ రంగ సంస్థలు తిరిగి బిహారీ కార్మికులను పంపించాలని ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన వివరించారు. ఇది బిహార్ ప్రజల క్రమశిక్షణ, కృషి, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు."రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే అభివృద్ధి చెందిన బిహార్ అవసరమని స్పష్టం చేశారు. మోదీ నాయకత్వంలో దేశంలో దేశభక్తి భావన మరింత బలపడిందని, విభిన్న నేపథ్యాలున్నా భారతీయులంతా ఏకమవుతున్నారని అన్నారు.తన నియోజకవర్గమైన మల్కాజిగిరి భారతదేశ ఆత్మను ప్రతిబింబిస్తుందని, ప్రతి రాష్ట్రానికి చెందిన ప్రజలు అక్కడ కలిసి జీవిస్తూ అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. దేశంలో యువత శాతం ఇరవై ఆరు కాగా, బిహార్‌లో అది ముప్పై ఆరు శాతంగా ఉండటం విశేషమని చెప్పారు. ఈ సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్‌లో నాలుగు లక్షల కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు.బిహార్ ప్రజలు అరాచక పాలనను తిరస్కరించి అభివృద్ధి, స్థిరత్వం వైపు అడుగులు వేశారని, అందుకే భారీ ప్రజాభిమానంతో భారతీయ జనతా పార్టీకి మద్దతు లభించిందని ఈటెల రాజేందర్ అన్నారు. తెలంగాణలో నివసిస్తున్న ప్రతి బిహారీ సోదరుడు, సోదరికి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచే దేశ అభివృద్ధిలో భాగస్వాములైన బిహార్ ప్రజలు, భవిష్యత్తులోనూ దేశ పురోగతికి కీలకంగా నిలుస్తారని చెప్పారు.

## మేడారంలో అమ్మవార్ల దర్శనం, జాతర ఏర్పాట్లపై సమీక్ష



**మేడారం, జనవరి 18 (పల్లె వెలుగు):**
సమ్మక్కసారలమ్మ వనదేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి.గద్దెల శాశ్వత నిర్మాణాలపై ఆర్‌అండ్‌బి అధికారులతో చర్చ.భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలుమేడారంలోని సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహా గిరిజన జాతర ఏర్పాట్లు, అమ్మవార్ల గద్దెల శాశ్వత నిర్మాణాలపై ఆర్‌అండ్‌బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమ్మక్కసారలమ్మ మహా గిరిజన జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగగా గుర్తింపు పొందిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరను భక్తి, శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.అమ్మవార్ల గద్దెలకు శాశ్వత నిర్మాణాలు చేపట్టి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భద్రత, రవాణా, తాగునీరు, వైద్య సేవలు వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి: మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట జనవరి 18 (పల్లె వెలుగు):**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్, విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జరిగే జీపు జాతాను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు



ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు .కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు .ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎల్గూరి గోవింద్, ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్, మేకన బోయిన శేఖర్, శశిరేఖ, జయమ్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, జి ఎం పి ఎస్ జిల్లా నాయకులు వీరబోయిన రవి, ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, నాయకులు చిన్న పంగి నరసయ్య, మామిడి సుందరయ్య, షేక్ సైదులు, ఒట్టే ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరడం ఖాయం :సంకినేని వెంకటేశ్వరరావు

**సూర్యాపేట జనవరి 18 (పల్లె వెలుగు):**
సూర్యాపేట మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరడం ఖాయం అని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన బిజెపి సూర్యాపేట మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ తో కలసి నాయకులకు దిశానిర్దేశం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు అభ్యర్థుల ఎంపిక కోసం కమిటీని వేశామని చెప్పారు. సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థులు తమ పేర్లను కమిటికి ఇవ్వాలని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 48 వార్డులలో వార్డు కమిటిలు వేయాలని, పార్టి కార్యాలయాలు ప్రారంభం చేసి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేస్తున్న అభివృద్దిని ఇంటింటికి ప్రచారం చేయాలని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలకు జిల్లా స్థాయి నాయకులను వార్డులలో ఇంచార్జ్ లుగా నియమిస్తున్నామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, గ్రామాలలో రోడ్లు చేస్తుందని, పట్టణంలో అమృత్ పథకం ద్వారా పార్కు లను అభివృద్ధి చేస్తున్నారని, అండర్ గ్రౌండ్ నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇస్తుందని తెలిపారు. జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తుందని అన్నారు. సూర్యాపేట కు రైల్వే లైన్ పై కేంద్రం సర్వే చేసిందని, త్వరలోనే రైల్వే లైన్ పనులు జరుగుతాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కోసం కేంద్రం నిధులు సమకూరుస్తుందని చెప్పారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి పై వార్డులలో ప్రచారం చేయాలని, సోషల్ మీడియా లో ప్రచారం చేసుకోవాలని అన్నారు. ప్రజలు బిజెపిని గెలిపించడానికి సిద్దంగా వున్నారని, బిజెపి నాయకులు కలిసిమెలిసి పనిచేసి మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రం లో




కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని, బిఆర్ఎస్ పార్టీ మూడు ముక్కలు కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కర్నాటి కిషన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, రంగరాజు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ డ్రాల పేరుతో మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పి నరసింహ

**సూర్యాపేట జనవరి 18 (పల్లె వెలుగు):**
లక్కీ డ్రా ల పేరుతో మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా కఠిన చర్యలతో ఆ దందాకు దాదాపు బ్రేక్ పడటంతో, ఇప్పుడు కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రా పేరుతో కొత్త మోసాలకు తెరలేపుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్లు, బైకులు, ఖరీదైన గ్యాడ్జెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను ఆకర్షించి నగదు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై రాష్ట్రంలో కొన్ని ముఖ్య నగరాల్లో, పట్టణాల్లో పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. కొందరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, సెలబ్రిటీలు తమ ఫాలోయింగ్‌ను ఉపయోగించి డ్రాలో పాల్గొంటే కచ్చితంగా బహుమతి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి డ్రాలకు ఎలాంటి చట్టబద్ధత లేదు. బహుమతులు అందకుండా ప్రజలు మోసపోవడమే జరుగుతోందని స్పష్టం చేశారు. లక్కీ డ్రా పేరుతో డబ్బులు వసూలు చేయడం, ప్రజలకు లాభాల ఆశ చూపించి మోసం చేయడం నేరమని అన్నారు. ఈ తరహా కార్యకలాపాలు ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ బ్యానింగ్ యాక్ట్, 1978 కింద నేరంగా పరిగణించబడతాయని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమించి లక్కీ డ్రాలు నిర్వహించే వారిపై, వాటిని ప్రమోట్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి వాటిని నిర్వహించిన, ప్రోత్సహించిన ఎంతవారిపైనైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com